TIMES OF VARTHA (18-02-24)R_times of varha main (13-2).qxd 2/18/2024 6:28 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | ఆదివారం, 18 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 224 | పేజీలు 09 | వెల : 6/-


## తలాతోక లేని తీర్మానంతో
# కులగణన ఎలా చేస్తారు..?

- కుల గణన ఎప్పటి వరకు పూర్తి చేస్తారు
- విధివిధానాలను ప్రకటించండి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్
- సీఎం రేవంత్‌పై కవిత ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




తలాతోక లేని తీర్మానాన్ని ఆమోదించి కులగణనను ఏ విధంగా చేస్తారని భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు..? ఎలా చేస్తారు..? ఏ సంస్థ ద్వారా కులగణన చేయిస్తారు..? బడ్జెట్ లో అందుకు కేటాయించిన నిధులెంతా..? కులగణన లక్ష్యాలేంటి..? అన్న అంశాలపై ప్రభుత్వం తీర్మానంలో స్పష్టత ఇవ్వలేదని ఎండగట్టారు. కులగణన తీర్మానం కంటితుడుపు చర్యగా మభ్యపెట్టే విధంగా ఉందని ధ్వజమెత్తారు. తలాతోక లేని తీర్మానం చేయడం పట్ల తాము తీవ్ర నిరసన తెలియజేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ లో తన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన చారి, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీహార్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి నిధులు కేటాయించడమే కాకుండా కులగణన పూర్తి చేయడానికి నిర్ణీత గడువును విధించాయని గుర్తు చేశారు. దాంతో బీహార్ లో బీసీల మొత్తం రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతానికి పెంచగలిగిందని, ఎంబీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, బీసీలకు అదనంగా 28 శాతం కల్పించి 43 శాతానికి పెంచిందని వివరించారు. కాబట్టి బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్ కు కూడా చట్టబద్ధత కల్పించాలని, బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు

మిగతా 9లో..

## పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు
# ఈసీ గ్రీన్ సిగ్నల్

- ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి
- అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్న ఎన్నికల ప్రధాన అధికారి
- ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 50% పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్




న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : త్వరలో దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. పార్లమెంట్ అలాగే ఆయా రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు రాజీవ్ కుమార్ చెప్పుకొచ్చారు.ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 50% పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. 22,685 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 300 పోలింగ్ స్టేషన్లు వికలాంగుల కోసం ఏర్పాటు చేసినట్లు రాజీవ్ కుమార్ చెప్పుకొచ్చారు. వచ్చే నెలలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి మే నెలలో రిజల్ట్స్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే దేశ

మిగతా 9లో..

## రైతుల సమస్యలపై దిగివచ్చిన కేంద్రం



- ఎంఎస్‌పీపై ప్యానెల్ ఏర్పాటుకు నిర్ణయం
- రైతుల నిరసన నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : పంటలకు మద్దతుధర(ఎంఎస్‌పీ)తో సహా 12 హామీలను అమలు చేయాలని, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు రైతులు ఆందోళన చేపట్టారు. 'ఢిల్లీ ఛలో' పేరుతో మార్చ్ నిర్వహించారు. అయితే, వీరిని హర్యానా-ఢిల్లీ సరిహద్దుల్లోనే పోలీసులు, కేంద్ర బలగాలు అడ్డుకున్నాయి. మరోవైపు రైతులతో కేంద్ర మంత్రులు పలు మార్లు చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. రైతుల సమస్యలను

మిగతా 9లో..

# ప్రాజెక్టు నిర్మాణంలో ఇన్స్‌ఫెక్షన్ కరువు

- నిర్మాణంలో తర్వాత పరిశీలించకుండానే ప్రారంభం
- అన్నారం బ్యారేజీలోనూ లీకులు మొదలయ్యాయి
- కాగ్ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు
- అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

పలు ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ

హైదరాబాద్,ఫిబ్రవరి17 :తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం, అన్నారం, మేడిగడ్డ సహా ఇతర ప్రాజెక్టులపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులు, రాష్ట్ర ప్రజలకు వివరించారు. అన్నారం బ్యారేజీలో శుక్రవారం నుంచి లీకులు మొదలయ్యాయని ఆరోపించారు మంత్రి ఉత్తమ్. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత కనీసం ఇన్స్‌ఫెక్షన్ కూడా లేకుండా ప్రారంభించారని మండిపడ్డారు. అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో అస్సలు నీరు నింపొద్దని %చీణూూ% రిపోర్టు ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. కాళేశ్వరం , దాని అనుసంధానంగా నిర్మించిన ప్రాజెక్టులో డిజైన్, నిర్మాణంలో లోపం ఉన్నట్లు విజిలెన్స్ రిపోర్టు బయటపెట్టిందన్నారు మంత్రి ఉత్తమ్. కాగ్ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసినా.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేకపోయారన్నారు మంత్రి ఉత్తమ్. శ్రీశైలం జలాశయాలు ఏపీకి తరలించేలా అప్పటి సీఎం కేసీఆర్ సహకరించారని ఆరోపించారు. ఆర్డీఎస్‌పై గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అక్కడి రైతులకు సాగునీరు అందడంలేదన్నారు. కృష్ణాజలాలను ఏపీకి తాకట్టు పెట్టి దక్షిణ తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీరు ఇచ్చి కాళేశ్వరం అని చెప్పారని వెల్లడించారు మంత్రి ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఉపయోగం ఎంతో తెలియదు కానీ..ప్రతియేటా కరెంట్ బిల్లు మాత్రం 10వేల కోట్లు ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్



శాఖ ప్రాజెక్టుల కోసం 84వేల కోట్ల అప్పు తెచ్చారన్నారు మంత్రి ఉత్తమ్. 'గత ప్రభుత్వం చేసిన ప్రతి రూపాయికి వచ్చే ప్రయోజనం 52 పైసలే.. కాంట్రాక్టర్లకు రూ.వేల కోట్లు లబ్ధి చేకూర్చినట్లు కాగ్ నివేదికలో చెప్పిందన్నారు మంత్రి ఉత్తమ్.

## తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం



### రవాణా శాఖలో భారీగా బదిలీలు

హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసా గు తోంది. అయితే.. తెలంగాణ రవాణా శాఖలో ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధమైంది. మొదటిసారి శాఖలోని ప్రతీ అధికారి బదిలీ అయ్యేలా రవాణా శాఖ ప్రత్యేక జీవో విడుదల చేసింది. అన్ని స్థాయుల్లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్థానచలనం జరిగింది.

మిగతా 9లో

## కాళేశ్వరం విచారణకు
# సిట్టింగ్ జడ్జి అవసరం

- సిట్టింగ్ జడ్జిని ఇవ్వాలని హైకోర్టును కోరినం
- కేంద్రం సీబీఐ విచారణ కోరితే మేమే వద్దన్నాం
- కేంద్రం విచారణ చేస్తే బీఅరెస్, బీజేపీ ఒకటవువతారు
- అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగానికి సంబంధించి అసెంబ్లీలో శ్వేతపత్రం సమర్పిం చింది. శనివారం ఉదయం సభ ప్రారంభం కాగానే నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. మంత్రి తన ప్రసంగంలో మేడిగడ్డ ప్రాజెక్టుపై ఆందోళనలను ఎత్తిచూపారు. ప్రాజెక్టుల పరిస్థితిని వివరించే సంక్షిప్త వీడియోను అసెంబ్లీలో పంచుకున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో చర్చలు కొనసాగుతున్నాయని, ఎన్‌డీఎస్ఏ నివేదికను సభకు సమర్పించారని మంత్రి ఉత్తమ్ ఉద్ఘాటించారు. ప్రాజెక్ట్ అనంతర తనిఖీలు లేకపోవడాన్ని మంత్రి ఉత్తమ్ ఎత్తి చూపారు , కాగ్ నివేదిక

మిగతా 9లో..

## మేము ఎవరికి
# వ్యతిరేకం కాదు

- మేనిఫెస్టో ప్రకారమే కులగణనపై తీర్మానం!
- అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నాం
- సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు?
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,ఫిబ్రవరి17 : మేము మాట ఇచ్చాము ఆ మాట ప్రకారం నిర్ణయం తీసుకున్నాం అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కులగణననీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు.. మేము ఎవరికి వ్యతిరేకం కాదు.. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన చెప్పారు. బడుగు బలహీన వర్గాలు సామాజిక, రాజకీయ, ఉద్యోగాల్లో ఎదగాలని మా ప్రభుత్వ ఆకాంక్ష.. మాజీ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ నిన్న బిల్లు ప్రవేశపెట్టిన

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
18-02-2024
2

## దివ్యాంగులకు ట్రై మోటార్ సైకిళ్ల పంపిణీ



### ట్రై మోటార్ సైకిళ్ల కొరకు ఆన్లైన్ లో దరకాస్తూ చేసుకోవాలి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఐకేపీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై మోటర్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఐకేపీ సీడిపివో జానకి అధ్యక్షతన పంపిణీ కార్యక్రమానికి ఆర్డీవో రాజాగౌడ్ తో కలిసి ముఖ్య అతిధిగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి ట్రై సైకిళ్లను దివ్యాంగులకు అందజేశారు. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు చదువు ఆపకుండా, కొనసాగించేందుకు ప్రభుత్వం ఐదు ట్రై మోటర్ సైకిళ్లను అందజేసిందని, ఈ సందర్భంగా బోధన్ పట్టణ, మండలానికి చెందిన దివ్యాంగులు రమ, గాయత్రి శివ, శ్రీకాంత్, అబ్దుల్ హఫీజ్ విద్యార్థులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని ఐసీడిఎస్ పీడీ రసూల్ బీ తెలిపారు. దివ్యాంగులకు ఆసరా కోసం ఏదైనా వ్యాపారం చేసుకోవడానికి, లేదా ట్రై మోటర్ సైకిల్, బ్యాటరీ మోటార్ సైకిల్స్ కొరకు ఆన్లైన్ లో దరకాస్తూ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు రాధిక, సౌజన్య, గంగవేణి, ఆసియా, కిరణ్, ఐసిడిఎస్ సిబ్బంది కృష్ణ, పట్టణ, మండల అధ్యక్షులు పాషా, నాగేశ్వర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఐక్యతను చాటుకునేందుకు టీఎన్జీవో ఒక వేదిక

### గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగులు అణిచివేతకు గురైనారు

### సంఘ బాధ్యులతో సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరిస్తా

### టీఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవం లో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





వివిధ శాఖల ఉద్యోగులంతా తమ ఐక్యతను చాటుకునేందుకు టీఎన్జీవో, ఎంప్లాయిస్ జేఏసీ ఒక వేదిక అయిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉద్యోగులందరినీ అభినందించారు. జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ముద్రించబడిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. టిఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన టీఎన్జీవోస్, టీజిఓస్, క్లాస్ ఫోర్ సంఘాల క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ముఖ్య అతిథులుగా టీఎన్జీవో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్ష ఉపన్యాసంలో అలుక కిషన్ మాట్లాడుతూ స్వతంత్రం పూర్వం నుంచి ఉన్న టీఎన్జీవో గత చరిత్రను కూలంకషంగా వివరించి సభ ప్రాంగణాన్ని మంత్రముగ్ధుల్ని చేసి ఉద్యోగుల సమస్యలపై ముఖ్య అతిథులకు విన్నవించారు. తదనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... వివిధ ఉద్యోగ సంఘాల క్యాలెండర్లను ఒకే వేదికపై మూకుమ్మడిగా ఆవిష్కరించేందుకు ఏర్పాటుచేసిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ ను అభినందిస్తూ... అధికారులు, ఉద్యోగులందరూ ఐక్యంగా ఉన్నామని తెలియజేసే వేదిక ఇదని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో అధికార, ఉద్యోగులందరూ అణిచివేతకు గురైనారని, వారి జీతభత్యాలు, సప్లమెంటల్ పేమెంట్లు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ త్వరలో ఉద్యోగుల ఖాతాల్లో జమ అదేవిధంగా నా వంతుగా కృషి చేస్తానని, ఉద్యోగుల సమస్యలన్నిటిని టిఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో సమన్వయం పరచుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారిని ఎంప్లాయ్స్ జేఏసీ ఆధ్వర్యంలో గజములతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ కో చైర్మన్, టీజీవో జిల్లా అధ్యక్షుడు సంఘం అమృత్ కుమార్, ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు నేతికుంట శేఖర్,సాయిలు,టీజీవో జిల్లా కార్యదర్శి హనుమంత్ రెడ్డి, కేంద్ర బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్,ఎం.సతీష్, క్లాస్ 4 సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర రాంజీ, గౌండ స్వామి, టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి సింగ్,రాములు,వినయ్ కుమార్, లావణ్య, పద్మా భార్గవి, టీఎన్జీవో అన్ని యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సుమన్ కుమార్, దినేష్ బాబు, కొంకి జాన్ శు భాకర్, రమేష్, షికారి రాజు, రాజశేఖర్, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, కేపీ సునీత, గగకిషన్, సత్యం, జాఫర్ హుస్సేన్, వసుమతి దేవి, అతీక్, మాణిక్యం, నటరాజ్ గౌడ్, సంజీవయ్య, ఉమా కిరణ్, నిరంజన్ గౌడ్, మంజుల, విజయలక్ష్మి, టీఎన్జీవో సలహాదారులు ఆకుల ప్రసాద్, బండి నరహరి, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ కేంద్రం బారాస పార్టీ కార్యాలయం లో బారాస పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ముఖ్య మంత్రి, బారాస పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్,బారాస పార్టీ రాష్ట్ర యువ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి .ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బారాస పార్టీ అదినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి, తెలంగాణ ఉద్యమం చేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి గొప్ప నేత కేసిఆర్ అని అన్నారు .తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా గత 9 సంవత్సరాల పాలనలో తెలంగాణని దేశంలో అభివృద్ధి పథంలో నిలబెట్టారు,వారు గొప్ప పరిపాలన దక్షకుడు అని కితాబిచ్చారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది,ఇప్పటికే తెలంగాణ ప్రజలకు అర్థం అవుతుంది హామీలు నెరవేర్చడంలో విఫలం అవుతున్నారని, ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండేది కాదు అని తొందర్లోనే మళ్ళీ మన కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బారసా బాన్సువాడ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ రమేష్ ను సన్మానించిన గ్రామస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సాలూర మండల తహసీల్దార్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన రమేష్ ను శనివారం పూలమాలలు వేసి శాలువాలతో గ్రామస్తులు పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అల్లే జనార్దన్, మాజీ సర్పంచ్ బుయ్యాన్ చంద్రకళ రాజప్ప, మాజీ ఉప సర్పంచ్ డిస్కో సాయిలు, ఎంపీటీసీ కందేలా సవిత సంజీవ్, డైరెక్టర్ రాజాగౌడ్ గ్రామపెద్దలు సురేష్ పటేల్, కేజీ గంగారాం, బండే శివరాజ్, కన్నె రమేష్, మోహన్, గ్రామస్తులు ఉన్నారు.

## బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం అమలు చేయాలి

### తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు వనమాల కృష్ణ, నరేందర్

### బీడీ కంపెనీ యజమానుల సంఘం అధ్యక్షునికి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీడీ కార్మికులందరికీ పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) ఆధ్వర్యంలో బీడీ కంపెనీ యజమానుల సంఘం అధ్యక్షుడు హెచ్.పీ. ప్రకాష్ ఉపాధ్యాయకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు వనమాల కృష్ణ, ఎం. నరేందర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలు పనిచేస్తున్న అన్ని కేటగిరిల కార్మికులకు కరువు భత్యం (విడిఏ) పెరిగిందన్నారు.వినిమయ ధరల సూచి 1696 నుంచి1809 పాయింట్లకి పెరిగిందని తెలిపారు. అంటే 113 పాయింట్లు పెరిగాయని,1994 అగ్రిమెంట్ ప్రకారం పాయింటుకు 10 పైసల చొప్పున, 11 రూపాయల 30 పైసలు పెరిగిందని తెలిపారు.ఈ పెరుగుదల 2024 ఏప్రిల్ 01 నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు కరువు భత్యం (విడిఏ) 11.30 పైసలు గాను పెంచి అదికూడా 2024 ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలని తెలిపారు.నెలసరి జీతాల ఉద్యోగులైన బీడీ సార్టర్, ఆకు,తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల,చెన్నీవాల, గంపవాల,వాచ్ మెన్ లకు నెల ఒక్కంటికి 339 రూపా యల చొప్పున పెంచి 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ ప్యాకర్లకు ఒక్కరోజు పనికి కరువుభత్యం (విడిఏ) 11 రూపాయల 30 పైసలు చొప్పున వివిధ రకాల నమున బీడీ ప్యాకింగ్ కలిగిన లక్ష బీడీ ప్యాకింగ్ కు కరువు భత్యం ఎంత అనేది నిర్ణయించ బడుతుందని తెలియజేశారు.పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని 7 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు.కాబట్టి పెరిగిన కరువు భత్యంలో (విడిఏ) అమలు చేయించుటకు పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ బీడీ కార్మికులందరికీ పిలుపునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు డి. రాజేశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకన్న,జిల్లా నాయకుడు బి. లింగం పాల్గొన్నారు.

## వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎగ్జిబిషన్ విజయవంతం

### క్షేత్రస్థాయిలో ఉపయోగపడేలా వినూత్న ఆవిష్కరణల ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసి) ఆధ్వర్యంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డు) తోడ్పాటుతో 'వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎగ్జిబిషన్' పేరిట నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రదర్శన విజయవంతమైంది. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ ప్రదర్శనను జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ లాంఛనంగా ప్రారంభించారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో రైతులు, వాటాదారుల ప్రయోజనం కోసం వారి విస్తరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఈ సందర్భంగా డీ.ఏ.ఓ తెలిపారు. గ్రామీణ, అట్టడుగు ఆవిష్కరణల కోసం మార్కెట్ను ఏర్పాటు చేయడం. కస్టమర్ ఎంగేజ్మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, వాల్యూ చైన్ డెవలప్మెంట్ వంటి వివిధ అంశాలపై దృష్టి సారించడంతో ఈ ఎగ్జిబిషన్ లబ్ధిదారులకు వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి, వాటిని అవలంభించడానికి ఆస్కారం కల్పించిందని అన్నారు. కాగా, రైతులు, విద్యార్థులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్పిఓలు), స్వయం సహాయక బృందాలు, స్థానికులు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, క్షేత్రస్థాయిలో ఉపయుక్తంగా నిలిచే వివిద వినూత్న ఆవిష్కరణలను తిలకించారు. వాటి పనితీరు గురించి ఆవిష్కర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విప్లవాత్మకమైన గ్రామీణ ఆవిష్కరణలు ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం చక్కటి వేదికగా నిలిచింది. వ్యవసాయం, నీటిపారుదల, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ, గ్రామీణాభివృద్ధి తదితర అంశాలలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు, మార్కెట్కు సిద్ధంగా ఉన్న, తక్కువ-ధర ఆవిష్కరణలను ప్రదర్శించడానికి 30 మంది పల్లె సృజన, ఆవిష్కర్తలు పోటీ పడ్డారు. రైతులు, వ్యవసాయ, అనుబంధ కార్మికులకు శారీరక శ్రమను తగ్గించడం, తక్కువ-ధర, స్థిరమైన పరిష్కారాలు, ఆవిష్కర్తలకు మార్కెటింగ్ సౌలభ్యం, వ్యాపార అవకాశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శన ఆవిష్కర్తలు, లబ్ధిదారుల మధ్య విలువైన సంబంధాలను సులభతరం చేయటమే కాక, రైతులు, స్థానిక సంఘాలు ఎదుర్కొంటున్న రోజువారీ సవాళ్లను పరిష్కరించడానికి, వినూత్న పరిష్కారాలను స్వీకరించి అమలు చేయడంపై చర్చలను ప్రోత్సహించాయి. ఈ కార్యక్రమంలో ఈడీఎం కార్తీక్, టీఎస్ఐసీ పీ.ఆర్ మేనేజర్ బుద్ధవరపు వాణి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### సమీక్ష సమావేశంలో

### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకట రమణ అధికారులను ఆదేశించారు. శనివారం తన చాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నెల 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. ఇంటర్ పరీక్షలకు 35,346 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 57 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, పదవ తరగతి పరీక్షలకు 22, 274 మంది విద్యార్థులకు గాను 143 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె. జానీ రెడ్డికి సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్న పత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావు లేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని,144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని,పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆహస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డీఐఈఓ రఘురాజ్, జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ విజయ భాస్కర్, ఆర్టీసీ ఆర్.ఎం కె.జానీ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు,



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి17, (టైమ్స్ అఫ్ వార్త ప్రతినిధి) :

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత టి.ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 జన్మదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నారు, వారితోపాటు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్. ఉప్పల పాటి శ్రీకాంత్.మాధవరం రోజా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేసిఆర్ పుట్టిన రోజు అంటే తెలంగాణ పుట్టిన రోజు అని ఆయన ఓటమిని తెలంగాణ ప్రజలు పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
18-02-2024


# బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్





కామారెడ్డి కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి మున్సిపల్ బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.మున్సిపల్ కౌన్సిలర్ లు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో శనివారం చేరారు.అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీ చేరిన కౌన్సిలర్లు కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తో సమావేశం అనంతరం పలు కీలక అంశాలపై చర్చలు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చాలా మంది నేతలు పార్టీ ఫిరాయించేందుకు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. ఈ క్రమంలో కొందరు నేతలు నేరుగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు.తాజాగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిలో కౌన్సిలర్ లడ్డు, లత శ్రీనివాస్, మహేష్, చాట్ల రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ముహమ్మద్ అలి షబ్బీర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పట్ల ప్రజలు ఇతర పార్టీ నాయకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో పాటు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తుందన్నారు.త్వరలోనే గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను 500 రూపాయలకే అందిస్తామన్నారు.త్వరలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తూ, రైతుబంధును ఎకరాకు పదిహేను వేల రూపాయలను అందించ బోతున్నట్టు చెప్పారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు. ఇలాంటి జనరంజక పథకాల ద్వారా పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందా అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ అన్వర్, మహమ్మద్ ఇషాక్ షేరు, పాత శివ కృష్ణమూర్తి, పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్, గడ్డం ఇందు ప్రియ వైస్ చైర్మన్, చాట్ల వంశీ, రవీందర్ గౌడ్, ఉర్దొండ వనిత, మామిళ్ళ రమేష్, ఆస్మా మొహమ్మద్ అంజద్, మమతా సాయిబాబా, శంకర్రావు, సుతారి రవి, తేజపు మానస ప్రసాద్, ఇల్లెందుల లత వేణు, తాటి లావణ్య ప్రసాద్, పడిగే సుగుణ. పాల్గొన్నారు.

## సృజానత్మక పోటీలలో రాష్ట్రస్థాయికి మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

సృజనాత్మక పోటీలలో సదాశివ నగర్ మోడల్ స్కూల్ విద్యార్థి పెయింటింగ్ విభాగము లో లక్ష్మిప్రసన్న జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో నిర్వహించిన పోటీలలో ఎంపికైందన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో సంజన ఉపన్యాస పోటీలలో కీర్తి కవిత్వ పోటీలలో ప్రత్యూష పాటల పోటీలలో రాణించారని తెలిపారు.సైన్సు టాలెంట్స్ టెస్ట్ లో జిల్లా స్థాయికి ఎంపిక సదాశివ నగర్ మండల కేంద్రంలో నిర్వహించిన సైన్సు టాలెంట్ లో మోడల్ స్కూల్ కు చెందిన హెచ్ పృథ్వీరాజు జి రుచితా జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. వీరికి గైడు టీచర్లు గా వ్యవహరించిన రాజేందర్ ,అరవింద్, వాసవి లను అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్, దశరథ్, చిత్ర, అనిత , నీరజ,లింగమయ్యలు పాల్గొన్నారు

## శ్రీ జగదాంబదేవి ,సేవాలాల్ మహారాజ్ మందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న

డీజీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి....



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం, వర్ని మండలం సేవాలాల్ తండాలో జరిగిన జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ మందిరం 9వ వార్షికోత్సవ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారంసురేందర్రెడ్డి. అనంతరం జగదంబ దేవి, సేవలాల్ మహారాజ్ ఆలయాలలో ప్రత్యేకపూజలునిర్వహించి,బోగ్ బండార్ మహొత్సవంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో బారాస ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, బంజారా సోదర, సోదరీమణులు, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ దేవి స్థిర ప్రతిష్ట విగ్రహమహొత్సవ వేడుక ల కరపత్రాల ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త పోచారం ప్రేమల –శంబురెడ్డి కరకములచే శనివారం శ్రీ కనక దుర్గాదేవి స్థిర విగ్రహ ప్రతిష్ట మహొత్సవ వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుండి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు శ్రీ కనకదుర్గ దేవి విగ్రహ స్థిర ప్రతిష్ట మహొత్సవములు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఫిబ్రవరి 19 సాయంత్రం అమ్మవారి ఊరేగింపు,20,21,తేదీలలో విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలు,22 తేదీన విగ్రహ ప్రతిష్ట మహొత్సవం,23న 108 కలశాలతో జలాభిషేకం, కుంబాభిషేకం,నిర్వహించి బోనాల ఊరేగింపు చేపట్టనున్నారు.సాయంత్రం శివపార్వతుల కళ్యాణ మహొత్సవంతో కార్యక్రమాలు ముగియనున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గౌండ,హిందూ వాహిని నాయకులు బేజగం సత్యనారాయణ గుప్తా,సరస్వతి ఆలయ అర్చకులు కాశీ సంతోష్ శర్మ, శ్రీ శారద సేవా సమితి మహిళా మండలి ప్రతినిధులు ధన గారి అర్చన, సరస్వతి దీక్షల గురుస్వామి డాక్టర్ కోత్వాల్ తుకారాం,తోపాటు భవానీ దీక్ష స్వాములు మామిళ్ళ రాజు అంబిలిపూర్ రాజు,సింగీతం విజయ్ కుమార్,బత్తిని విటల్, పెయింటర్ శ్రీనివాస్,దావుగారి విట్టల్,పొట్టి సాయిలు,గైని మొగులయ్య, గుండ గంగాధర్,తో పాటు ఎద్దు బలి సిద్ధార్థ, వడ్ల శివ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పొరేషన్ వైస్ ఛైర్మన్‌ను కలసిన దళిత బంధు లబ్ధిదారులు

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి



దళిత బంధు నిధులు విడుదల చేయాలని హైదరాబాద్‌లోని ఎస్సీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కరుణాకర్ ను శనివారం కామారెడ్డి జిల్లా దళిత బంధు లబ్ధిదారులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ కరుణాకర్ సానుకూలంగా స్పందించి, అంతే కాకుండా ప్రతి జిల్లా నుండి దళిత బంధు లబ్ధిదారులు గా ఎంపీక అయిన వారి లిస్ట్ ప్రభుత్వం అడిగిందని, కాబట్టి దాని పరిశీలన జరుగుతుందని, త్వరలోనే దీని పై ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఎస్సి కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ ను కలిసిన వారిలో రవీందర్, స్వామి , నర్సింలు ఏళ్లము, నర్సింలు, ధనరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండా వాసికి గురుకుల పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగం

ప్రశంసించిన క్యూరియస్ అకాడమీ ఫౌండర్ వినోద్ నాయక్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలోని చింతల్ పేట్ తాండకు చెందిన దారవత్ దిగంబర్ అనే తాండావాసి ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఇటీవల విడుదల చేసిన గురుకుల విద్యాసంస్థల లో గ్రామ ఉపాధ్యాయునిగా దిగంబర్ ఉద్యోగం సాధించాడు.ఈయన తల్లిదండ్రులు రాంచందర్,జిరి బాయి వ్యవసాయ కుటుంబానికి చెందినవారు.చిన్నతనం నుంచి ఆటలలో చురు కుగా పాల్గొనే దిగంబర్ 10వ తరగతి,ఇంటర్మీడియట్ బోధన్ లో పూర్తి చేశాడు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. అయితే వ్యాయామ విద్యపై ఉన్న మక్కువతో విశాపట్నంలోని ఆంధ్ర విశ్వవద్యాలయంలో వ్యాయామ విద్యలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారుచదువుతోపాటు క్రీడలలో పాల్గొని రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పత కాలు సాధించారు. 2021లో ఆంధ్రప్రదేశ్లోని కర్నూల్ లో జరిగిన జాతీయస్థాయి బెస్ బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు.క్యూరియస్ తైక్వాండో అకాడెమీలో శిక్షణ పొంది 2022లో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించారు. అయితే తాజాగా ఇటీవల హైదరబాద్ లోనీ లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం .ఈ సందర్భంగా క్యూరియస్ అకాడెమీ ఫౌండర్,హెడ్ కోచ్ వినోద్ నాయక్ ప్రత్యేకంగా సన్మానించారు.

## "రెడీమిక్స్ లారీ డ్రైవర్ హుస్సేన్ కి న్యాయం చేసిన"

బిఆర్ఎస్ కేవి రాకార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలుష్ట

కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కార్మిక నాయకుడు రవిసింగ్ కి కృతజ్ఞతలు తెలిపిన డ్రైవర్ హుస్సేన్



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "రెడీ మిక్స్"లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గర హుస్సేన్ అనే వ్యక్తి డ్రైవర్ గ గత కొన్ని సంవత్సరాలుగా అతను పని చేయడం జరుగుతుంది... డ్రైవర్ హుస్సేన్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది... హుస్సేన్ కు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి, వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి హుస్సేన్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గరికి వెళ్లి హుస్సేన్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ హుస్సేన్ కి ఇప్పించడం జరిగింది... హుస్సేన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు....

## తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం జూనియర్ కళాశాల

మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన

మండల కాంగ్రెస్ నాయకులు





టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తిరుమలగిరి మండల ప్రజల చిరకాల వాంఛ అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేసిన శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామెల్ గారి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికైన 70 రోజుల్లోనే ముఖ్యమంత్రి గారి తోటి కొట్లాడి కళాశాల మంజూరు చేయడం చాలా. అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే గారు ఈ ప్రాంత అభివృద్ధి పట్ల రుద్రవరం లేకుంటే చిత్తశుద్ధితో పనిచేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. తుంగతుర్తి లో ప్రజా పాలన కొనసాగుతుందని భవిష్యత్తులో సామెల్ గారి నాయకత్వంలో నియోజకవర్గ%శీ% అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావ%శీ% వ్యక్తం చేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకేపల్లి కొండల్ రెడ్డి గంట అమరేందర్ రెడ్డి మూల రవీందర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్ జిల్లా ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు రాజు మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ప్రేమ్ ప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు కందుకూరు లక్ష్మయ్య బర్ల సోమనర్సయ్య రాములు నాయక్ తిరుమని యాదగిరి సర్పంచ్ రామోజీ కౌన్సిలర్ బత్తుల శ్రీను గిలకత్తుల రాము ప్రియులత గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న నాయిని కృష్ణ దాచేపల్లి శ్రీను భానోత్ భాస్కర్ గుగులోతు సుధాకర్ కోపరేటివ్ డైరెక్టర్ కృష్ణ నాయక్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కందుకూరు రమేష్ పానుగంటి గణేష్ గడ్డి దిలీప్ హిరు నాయక్ మాసంపల్లి మోహన్ రాము నాయక్ మోహన్ నాయక్ ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు కుమార్ నాయక్ పలువురు పాల్గొన్నారు..

## హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యపై త్వరితగతిన విచారణ చేపట్టాలి

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి. ఆర్. శివప్రసాద్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన ఎస్సీ హాస్టల్లో ఇద్దరు అమ్మాయిల ఆత్మహత్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి.ఆర్ శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దీనిపైన విచారణకు ఆదేశించాలని, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఈ ప్రభుత్వాని కి బుద్ధి చెప్తామని, ఈ రాష్ట్రంలో ఉన్న దళిత విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపి వారికి భారతీయ జనతా పార్టీ అండగా ఉందని విషయాన్ని తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుమార్, సందీప్ కుమార్, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బాలకృష్ణ, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి సాయి పవర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-02-24)R_times of varha main (13-2).qxd 2/18/2024 6:28 AM Page 4



## కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ని మర్యాద పూర్వకంగా కలసిన

### బండి రమేష్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు...



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుకా చౌదరి ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎంపిక చేసిన సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రేణుకా చౌదరి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.బండి రమేష్ తో పాటు కూకట్పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు,ఇతర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చున్ను పాషా, గోపాల్ రెడ్డి, యాదగిరి, నయీమ్, రమేష్, అస్లాం, నరేష్ తదితరులు పాల్గొని రేణుక చౌదరి ని అభినందించడం జరిగింది...

## మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో శనివారం నిజాంపేట మండల కేంద్రంలో శ్రీ రేణుకా మాత ఆలయం ఆవరణలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద కేసీఆర్ నిండు నూరేళ్ళుకనుమ8 సంభరాలు జరుపుకోవాలని, అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, సుధాకర్ రెడ్డి, చల్మెడ ఎంపీటీసీ బాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహిపాల్, మండల యువజన నాయకులు, మెదక్ కౌన్సిలర్ జయరాజు, మండల సీనియర్ నాయకులు నందిగామ సంపత్, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, రాజేందర్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లం గ్రామంలో ఘనంగా కెసిఆర్ బర్త్ డే వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపన్ పల్లి సా యిలు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రథసారధి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బర్త్ డే సందర్భంగా శనివారం బోర్లం గ్రామ గాంధీచౌక్ చెరస్తా లో ఘనంగా బర్త్ డే కేక్ కట్టింగ్ చేసి స్విట్స్ పంచిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు ,మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బోర్లం బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి , రాజేశ్వర్ గౌడ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె చిన్న సాయిలు, మాజీ ఉపసర్పంచ్ మమ్మాయి కాశీరం, గంగా హన్మాండ్లు, మన్నె రమేష్, బోర్లం అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు నల్లోళ్ల సాయిలు, మాజీ వార్డ్ సభ్యుడు పి .జీవన్ ,డాక్టర్ సాయిలు, బొంబాయి సులేమాన్, హన్మాండ్లు, కాపర్తి శివరాజులు, కే. భరత్, ఏడే రవి, సయ్యద్ అలీ, కప్ప సంగమేష్, ఇంద్రశేన్ రెడ్డి, బొప్పని శ్రీనివాస్, సదా పవన్, వడ్ల వెంకటి, కశిం, తదితరులు, పాల్గొన్నారు.

## నయరా లక్కీడ్రా విజేతకు స్కూటి అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–

మండలంలోని అందుగుల పేట గ్రామ సమీపంలో గల నయరా పెట్రోల్ బంక్ లో నిర్వహించిన లక్కీ డ్రా పోటీల్లో విజేతగా నిలిచిన మామిళ్ల అరుణ్ కుమార్ కు శనివారం నయరా డిడిఎం క్షితీష్ సాహు విజేతకు స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నయరా సంస్థ గత రెండు నెలలుగా పెట్రోల్ కస్టమర్ల కొరకు స్కీం ను ప్రవేశపెట్టి, ఆ స్కీములో 200 రూపాయల పెట్రోల్ పోసుకున్న ప్రతి కస్టమర్ కు కూపన్లు జారి చేయడం జరిగిందన్నారు. ఈ స్కీంలో గెలుపొందిన వారికి పది రూపాయలు నుండి 1000 రూపాయలు నగదు బహుమతి అందిస్తూ, మెగా లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతకు స్కూటీని అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మేము సైతం స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ డీలర్ కే శ్రావణ్ కుమార్ ను అభినందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నయరా సేల్స్ అధికారి కోట శివ, మణిజిత్ కిషోర్, నయరా డీలర్ కే శ్రావణ్ కుమార్, మేనేజర్ ఎన్ చంద్రశేఖర్, సేల్స్ మెన్లు కుమార్, మహేష్, శేఖర్, మేము సైతం స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు బూబత్తుల శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాగునీటిని వృధా కాకుండా వినియోగించుకోవాలి

### కర్మాగారం ప్రారంభానికి సమీక్షలు జరుపుతున్నాం...

### బీఆర్ఎస్ పాలనలో చక్కర కర్మాగారం మూత పడింది....

### చక్కర కర్మాగారాలు పునరుద్దరించేందుకు ముఖ్యమంత్రి సానుకూలం..

### ప్రతి ఎకరాకు సాగు నీరు..

### కాంగ్రెస్ లో చేరిన పలువురు మాజీ సర్పంచులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





గత బీఆర్ఎస్ పాలనలో చక్కర కర్మాగారం మూతపడిందని, మూతపడిన చక్కర కర్మాగారాన్ని పునరుద్దరించేందుకు ఈ నెల 20న పట్టణంలోని శక్కర్ నగర్ లో గల నిజాం చక్కర కర్మాగారాన్ని కమిటీ సందర్శిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చక్కర కర్మాగారాలను పునరుద్దరించేందుకు సాను కూలంగా ఉన్నారని, స్థానిక రైతులతో, మేధావులతో చర్చించి తగిన సూచనలు తీసుకుంటామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని నీటి పారుదల శాఖ అతిధి గృహంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని, రైతులు ఎలాంటి ఆందోళనలకు గురి కావద్దని భరోసానిచ్చారు. రెండు లక్షల ఎకరాలు సాగవుతుందని, రైతులు సాగు నీటిని వృధా కాకుండా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.రాష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో నిజాం చెక్కర కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని హామీలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలు అధికారం వచ్చిన తర్వాత పూర్తిగా మర్చిపోయారని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత్రుత్వంలో పునరుద్దరణ కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబుతో పాటు తాను గత 15 రోజుల క్రితం నిజాం చక్కర కర్మాగారాల గురించి చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు.జాయింట్ వెంచర్ల నడుస్తున్న కర్మాగారంపై ఎమ్మెల్సీ కవితకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే పూర్తిగా మూసి వేయించడం జరిగిందన్నారు. స్థానిక రైతులతో కలిసి మూతపడిన చక్కర కర్మాగారాన్ని కమిటీ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుందన్నారు. చక్కర కర్మాగారాలపై వున్న 400 కోట్ల రూపాయల అప్పులకు గాను 200కోట్ల రూపాయలు చెల్లించేందుకు బ్యాంకులతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొప్పర్తి మాజీ సర్పంచ్ బుజ్జి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కుమ్మన్ పల్లి మాజీ సర్పంచ్ గంగాధర్, చిన్న మావంది మాజీ సర్పంచ్లు రాములు, సాయిలు హస్తం గూటికి చేరారు. వీరికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాల ప్రారంభంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం నుండి స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈమేరకు బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నేటి నుండి ఈనెల 25 వరకు బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు.17వ తేదీ నుండి 19వ తేదీ వరకు అధ్యయన ఉత్సవం,ద్రవిడ ప్రబంధ పారాయణం నిర్వహించడం జరుగుతుందని, 20వ తేదీన శాల ప్రతిష్ట, వాస్తు హోమం, ధ్వజారోహణం,యజ్ఞం నిర్వహించడం జరుగుతుందన్నారు. 21వ తేదీన ఉదయం యజ్ఞం, బలిహరణం, సాయంత్రం స్వామి వారి కళ్యాణ మహోత్సవం కలదని, అలాగే 22వ తేదీన బలిహరణం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతా యన్నారు.24వ తేదీన సాయంత్రం స్వామివారి రథోత్సవం అలాగే 25నచక్రతీర్థం (జాతర) తో పాటు సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతర బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా నలుమూలల నుండి భక్తులు విచ్చేయనున్నట్లు ఆలయ ఈఓ వేణు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ఆత్మహత్యతో సమానం

### మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం

### అధైర్య పడవద్దు.. కార్యకర్తలకు అండగా ఉంటా

### బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




సుదీర్ఘ సమర్ధవంత పాలనలో కొనసాగిన నాయకులు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే అవి ఆత్మహత్యలతో సమానమైన అని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ.. అధికారం ఉన్నదా లేదా అనేది ముఖ్యం కాదు కానీ.. పని చేస్తున్నారా లేదా అనేది ముఖ్యం అని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు చేయని పనిని నిజామాబాదులో ఎనలేని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. ఇందులో భాగంగా గత తొమ్మిది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పార్టీ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వ పాలనలో నిజామాబాదులో సమీకృత కలెక్టరేట్, ఐటి హబ్, మున్సిపల్ నూతన భవనం, ఆర్ యు బి ని నిర్మించామన్నారు. అంతేకాకుండా చివరి మజిలీ ఘనంగా జరుపుకునేందుకు వైకుంఠధామాలు, విద్యారంగంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు నాణ్యమైన మౌలిక వసతులను కల్పించే విధంగా మైనార్టీ రెసిడెన్షియల్ గురుకులాలు నిర్మించామన్నారు. రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తిచేసుకుని వచ్చే 50 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా పనులు చేపట్టడం జరిగిందన్నారు. నిజామాబాద్ జిల్లాలో చాలా కుల సంఘాలకు కోట్ల రూపాయలు ఇచ్చి అభివృద్ధి చేశామన్నారు. కుల సంఘాలు, భవనాలు, గుళ్ళు, దర్గాలో నిర్మించడం జరిగిందన్నారు. గెలుపు ఓటములు సహజమని, ఇన్ని చేసిన టిఆర్ఎస్ పార్టీని ఓడిస్తే, ఏమి చేయని కాంగ్రెస్ పార్టీని ఎందుకు తిరస్కరించకుండా ఉంటారన్నారు. అయితే కొంతమంది నాయకులు వచ్చే మున్సిపల్ ఎలక్షన్లో సీట్ల కోసం, స్వార్ధ ప్రయోజనాల కోసం ఇతర పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మేము ఉద్యమ నాయకులం, తెలంగాణ కోసం అహర్నిషలు కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. 2009లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన నిజామాబాదులోనే ఉ ంటున్నానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో 2018లో ఎమ్మెల్యేగా గెలుపొంది పది సంవత్సరాలు నిజామాబాదులో ఎనలేని అభివృద్ధి చేసినవన్నీ కళ్ళముందే కనిపిస్తున్నాయన్నారు. ఆది నుంచి పార్టీ జెండా నీడలో ఉంటున్న నాయకులు అంతా ఏ విషయంలోనూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారే తలంపుతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే అవి ఆత్మహత్యతో సమానం అని గుర్తు చేశారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదనీ, ఎల్లప్పుడు నిజామాబాద్ అర్బన్ ప్రజలకు నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు. పార్టీని నమ్ముకొని ఎవరైతే ఉంటారో వాళ్లకే టికెట్లు వస్తాయని వాళ్లకే పదవులు వస్తాయి మాట ఇచ్చారు. పదవిలో ఉన్న లేకున్నా ప్రతి వారం వస్తా కార్యకర్తల్లో ఉ త్సాహాన్ని నింపి సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ భవిష్యత్ కార్యాచరణ దిశగా ముందడుగు వేస్తామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లేడా అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నార న్నారు. మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, నాయకులు, కార్యకర్తలు, పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరూ అధైర్య పడొద్దనీ నేనున్నాననీ నమ్మకాన్ని కల్పిస్తూ పార్టీకి వ్యతిరేకంగా వచ్చే వదంతులను నమ్మొద్దనీ సూచించారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉద్యమం ముందుండి కొట్లాడామని ఎప్పటికీ కార్యకరలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలని ఇచ్చి ప్రజలను మోసం చేసారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ది చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నుడా ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, రవి చందర్, దండు చంద్ర శేఖర్, దారం సాయిలు, మాయావర్ సాయిరాం, దండు రాజేంద్రప్రసాద్, ఎస్ ఏ అలీమ్, మీర్ మజాజ్ అలీ, నవీద్ ఇక్బాల్, ఫయాజ్, ఇమ్రాన్ షెహజాద్, ఫహీమ్, కార్పొరేటర్లు ఖుద్దూస్, లావణ్య నవీన్, ధర్మపురి, ఉమారాణి శ్రీనివాస్, ఉమారాణి ముత్యాలు, సాయి వర్ధన్, పార్టీ బి.సి సెల్ అధ్యక్షుడు గాండ్ల లింగం, యస్సి సెల్ అధ్యక్షుడు నీలగిరి రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షురాలు ఛాంగు భాయ్, చంద్రకళ, చింతకాయల రాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ బర్త్ డే సెలబ్రేషన్స్

### కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన మాజీ ఎమ్మెల్యే బీగాల

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపకుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆదరాభిమానాలతో ముఖ్యమంత్రిగా గత తొమ్మిది సంవత్సరాలు సమర్ధవంతంగా పరిపాలించిన కేసీఆర్ నేటికీ ఆయన మాజీ ముఖ్యమంత్రి కాదు.. తాజా ముఖ్యమంత్రి అని భావిస్తున్నామని పలువురు వర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధికి మారుపేరుగా తమ తమ నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలను ప్రోత్సహిస్తూ అభివృద్ధికి అద్దం పట్టే ఆలోచన, పనితీరు విధానాన్ని పలువురు ప్రశంసించారు. ఈ నేపథ్యంలో త్వరలో భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నుడా ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, రవి చందర్, దండు చంద్ర శేఖర్, దారం సాయిలు, మాయావర్ సాయిరాం, దండు రాజేంద్రప్రసాద్, చింతకాయల రాజు, మీర్ మజాజ్ అలీ, నవీద్ ఇక్బాల్, ఫయాజ్,కార్పొరేటర్లు ఖుద్దూస్, లావణ్య నవీన్, ధర్మపురి,ఉమారాణి శ్రీనివాస్,ఉమారాణి ముత్యాలు, సాదుల సాయి వర్ధన్,పార్టీ బి.సి సెల్ అధ్యక్షులు గాండ్ల లింగం, యస్సి సెల్ అధ్యక్షుడు నీలగిరి రాజు,ఎస్టీ సెల్ అధ్యక్షురాలు ఛాంగు భాయ్,చంద్రకళ ఇతర నాయకులు,కార్యకర్తలు,,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
18-02-2024


# కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో మునుగోడు నియోజకవర్గానికి అభివృద్ధి పరుస్తాం
- బేశజలాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ గొడుగు కింద కలిసి పని చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎంపీ ఎన్నికల బరిలో ఉంటా ? : మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేలమల కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వేడి బిజెపిలో చేరిన 84 రోజులు తనను ఎంతగానో బాధించాయని, తాను బ్రతికి ఉ న్నంత కాలం కాంగ్రెస్ పార్టీతోనే ఉంటూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, ఇటీవల గాంధీభవన్ లో కేరళ, లక్షదీప్, ఎ సి సి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీప్ దాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న అనంతరం మునుగోడు తన క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశ ంలో పాల్గొన్న ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మునుగోడు నియోజకవర్గం వేద మండలాల నుండి సుమారు వందమంది ఒక్క నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు జానారెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లతో కలిసి వారి సలహాల మేరకు రాజగోపాల్ రెడ్డి తో వర్గ విభేదాలు లేకుండా ఆయన భాగస్వామ్యంతో మునుగోడు ప్రాంత అభివృద్ధి కోసం నా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నా జీవిత ఆశయం, నా కేర్ ఆఫ్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఏఅని అన్నారు. మా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, తాను కాంగ్రెస్ పార్టీ అనే కొడుకు కింద ఉండి పని చేస్తానని. ఓక్కానించారు. తాను పార్టీలో చేరే టప్పుడు ఎటువంటి షరతులతో పార్టీలో చేరలేదని, గ్రూపులకు ఆతీతంగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల మునుగోడు కేంద్రంలో జిల్లా మంత్రివర్యులు,మా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో సంప్రదించి బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరనున్న భారీ నాయకులు కార్యకర్తలతో గొప్ప సభను ఏర్పాటు చేసేందు వారి అనుమతి తీసుకోబో నున్నానని చెలమల్ల కృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్ర యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగుజాడల్లో ఉంటూ ప్రజాసేవకు అంకితం అవుతానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయం గా ఒక బృహత్తర విజన్ తో పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి మునుగోడు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. జరగబోవు పార్లమెంటే ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే ఎన్నికల బరిలో ఉంటానని ఆయన సూచాయిగా తెలిపారు. అంతేగాక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా మునుగోడు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిల్వర్ నరసింహ, రాచమల్ల యాదయ్య, చాపల నరసింహ, గూడూరు వెంకటేశం, ఎన్ సత్తయ్య పెన్ రెడ్డి, నవీన్ రెడ్డి ఏదుల అరవింద్ రెడ్డి, జనార్దన్ రెడ్డి లతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందబోతున్న అధికారికి సన్మానం




టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో ఎస్ఓటు డైరెక్టర్ పిపి గా విధులు నిర్వహిస్తూ, ఈనెల చివరన పదవీ విరమణ పొందబోతున్న జి నాగేశ్వరరావు శనివారం ఏరియాను సందర్శించిన సందర్భంగా, ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, జిఎం కార్యాలయ అధికారులు ఆయనకు పుష్పాగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ, సిఎంఓ గా సింగరేణికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. గతంలో ఏరియాలో కాసీపేట గని మేనేజర్ గా, కాసీపేట గ్రూప్ ఏజెంట్ గా, ఆర్ఎస్ కోల్ వాషరి ప్లాంట్ ఇంచార్జ్, ఏరియా రక్షణ అధికారిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఐఈడి డిజిఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్విఎస్కే ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎస్టేట్ అధికారి మైత్రేయ బంధు, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్ లు పాల్గొన్నారు.

## నర్సరీలలో మొక్కలను సంరక్షించండి



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నర్సరీలలో మొక్కలను సంరక్షించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. మండలంలోని చిర్ర కుంట, ఆదిల్ పేట గ్రామపంచాయతీలలోని నర్సరీలను శనివారం ఆయన సందర్శించి, నర్సరీ నిర్వాహకులకు పలు సూచనలు అందజేశారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను సైతం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేసవికాలం ఎండలు ముదురుతున్నందున ఉపాధి హామీ కూలీలు ముందుగా పనికి రావాలని సూచించారు. అనంతరం నూతన మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాజేశ్వర్ ఆదిల్ పేట గ్రామంలోని మండల ఎంపిపి గుర్ర మంగ స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపిపి గుర్రం మంగ, శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఎంపీడీవో రాజేశ్వర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ బి బీరయ్య, ఈజిఎస్ ఏపిఓ రజియా, టిఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.


## కెసీఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసీఆర్ జన్మదిన వేడుకలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వర కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు మంకెన రమేష్, పెంటాల పుల్లయ్య, సిహెచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన ఆదే ప్రవీణ్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణా రాష్ట్ర ఎమ్మెల్యే కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికై తొలిసారి నిజామాబాద్ కు విచ్చేసిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ కుమార్ అధ్యర్వంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీకి ధన్యవాదములు తెలుపుతూ ఇదేవిధంగా బీసీ లకు నామినేటెడ్ పదవులల్లో మంచి అవకాశాలు ఇవ్వడం సంతోషించదగ్గ విషయం అనీ, తెలంగాణాలో మెజారిటీ ప్రజలు ఉన్న బీసీ లకే పదవులల్లో మరింత అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ మండలం ప్రెసిడెంట్ పైసా ఎల్లయ్య, సీనియర్ నాయకులు ఈర్ల శేఖర్,వేముల దేవిదాస్,కోనేరు సాయి కుమార్ పాల్గొన్నారు.

## బిఆరెస్‌కు మరో షాక్..
## కాంగ్రెస్‌లో చేరిన సొసైటీ ఛైర్మన్, సర్పంచ్..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





ఎడపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగావలసలు కొనసాగుతున్నాయి. ఇటీవల పలువురు సర్పంచులు, ఎడపల్లి మండల జడ్పీటిసి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్ దంపతులు బిఆరెస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా శనివారం బిఆరెస్ పార్టీకి చెందిన ఎడపల్లి సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి,బాపునగర్ సర్పంచ్ మేఘవత్ సునీత రవి దంపతులు ఆగ్రామ ఉపసర్పంచ్ కిరణ్ లు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదిలావుండగా ఈ నెల మరికొంతమంది బిఆరెస్ పార్టీకి చెందిన నాయకులు,కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈకార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ నారాయణ, బిల్లా రామ్మోహన్, ఈరెంటి లింగం, పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజు హాజరై ముఖ్యంగా 10 వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సందర్భంలో విద్యార్థులను బాగా చదివించడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేసి విద్యార్థుల యొక్క చదువుపై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా కిషన్, ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం, నవీన్ కుమార్, శ్రీనివాస్, సాయిలు, సహేందర్, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని జన్మల కన్నా మానవ జన్మ ఉత్తమమైనది



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

అన్ని జన్మలలో కన్న మానవ జన్మ ఉత్తమమైనదనీ తొగుట రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు అన్నారు. శనివారం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో శ్రీపాలోజ్యుల శ్రీనివాస్ శర్మ గారి ఇంట్లో స్వామివారికి పాదపూజ చేసిన సందర్భంగా అనుగ్రహ భాషణ చేశారు. అన్ని జన్మలలో మానవ జన్మ ఉత్తమమైనదని ఈ జన్మకు వచ్చి నందుకు దైవ నామ స్మరణ చేసి జన్మ సార్థకత చేసుకోవాలని వారు అన్నారు. తోటి మాన వుడిలో భగత్ స్వరూపంగా భావించాలనీ, ఈర్ష్య ద్వేషాలు వదలాలని స్వామి వారు సూ చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టుముట్టు గ్రామాల ఆత్మీయులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



టైమ్స్ అఫ్ వార్తా- సదాశివనగర్

టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన సందర్భంగా సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట, మూడేగా గ్రామాల మధ్య గల వీర హనుమాన్ దేవాలయంలో మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చల్లగా ఉండాలని మళ్లీ పేద ప్రజల కోసం త్వరలోనే అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయస్వామి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు సాయ గౌడ్, మూడేగా పార్టీ అధ్యక్షుడు గంగాధర్, రైతు నాయకుడు గడిల గంగాధర్ రావు, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు

## బాన్సువాడ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ డివిజనల్ పోలీస్ అధికారిగా సత్య నారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు .హైదరాబాదు ఇంటెలిజెంట్ విభాగంలో విధులు నిర్వహించి బదిలీ ప్రక్రియలో భాగంగా బాన్సువాడ డిఎస్పీగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో విజయవంతంగా బాధ్యతలు నిర్వహిస్తారని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి కార్యాలయం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై కళాజాత



టైమ్స్ ఆఫ్ వార్త – మోతె

కోదాడ మోతె శనివారం ఆర్థిక అక్షరాస్యత పై కళా జాత ప్రదర్శన అనంతరం బ్యాంక్ మేనేజర్ రూప మాట్లాడుతూ మండల పరిధిలోని మామిళ్ల గూడెం గ్రామంలో ఏ పి జి బి బ్యాంక్ పరిధిలో జరిగే లవా దేవిలన్ని ప్రతి ఒక్కరు తమ ఖాతాదారులు ఎకౌంట్ తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రతి పథకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు ఇన్సు రెన్స్ పి యం జె జె బి వై పి యం వై జే పి వై ఏ పి వై వంటి వాటిని తీసుకోవాలని కోరారు అనుకొని అపద లో మన కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం జరిగిన ఇన్స్ రేన్స్ తో కుటుంబానికి బరోసా ఉంటుందని చెప్పారు మహిళలు తప్పకుండా పొదుపు చేసుకోవాలని రైతులు ప్రభుత్వ సహాయం పొందాలని సూచించారు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండటం తో ప్రతి ఒక్కరు అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో క్యాషియర్ చక్రధర్ బ్యాంక్ సిబ్బంది సైదులు ఏ జి పి బ్యాంక్ మిత్ర జి పుష్ప కళా జాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
18-02-2024


## విద్యార్థినుల పై వేధింపులను అరికట్టేందుకే షీ టీంలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో విద్యార్థినులకు, యువతి, మహిళలపై భద్రత లేకుండా పోతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం షీ టీం లను అమల్లోకి తెచ్చిందని ఐదవ టౌన్ ఎస్ఐ స్రవంతి అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల నాగరం లో షీ-టీం ల ప్రాముఖ్యతను కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 5వ టౌన్ ఎస్సై స్రవంతి, అప్పారావు మాట్లాడుతూ.., మహిళా భద్రతకు మార్గదర్శకులుగా నిలవడం, స్నేహ పూర్వకమైన పోలీసింగ్ అందించాలనే పెద్ద లక్ష్యంతో మహిళలకు పూర్తిగా సురక్షితమైన, భద్రతో కూడిన వాతావరణాన్ని అందించాలనే ఆలోచనతో, విద్యార్థినిల పట్ల వేధింపులను అరికట్టడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం '%ూఎజు% టీమ్స్' ను 2014 అక్టోబర్ 24న హైదరాబాద్ నగరంలో ప్రారంభించిందన్నారు. వేధింపులకు గురైన వారు 100 నంబరుకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్ష కార్యదర్శులు భూలోకం విజయకాంతరావు, బంగారు వీర బ్రహ్మం, ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ భార్గవి, అధ్యాపకులు సుమాంజలి, షీ టీం కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాం శనివారం నిజామాబాద్ కు విచ్చేసిన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లాకు కొత్తగా రెండు సివిల్ కోర్టులు మంజూరయ్యాయి. కొత్తగా ఏర్పాటైన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి (అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి), ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి (ఐదో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్) కోర్టులను హైకోర్టు న్యాయమూర్తి ఎన్. తుకారాం జిల్లా కోర్టుల భవన సముదాయంలో ప్రారంభించారు. ముందుగా ఆయన స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకోగా జిల్లా జడ్జి కె. సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు డీసీపీ జయరాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్, అదనపు కలెక్టర్లతో హైకోర్టు న్యాయమూర్తి అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు. అంతకు ముందు ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

## బాజిరెడ్డి గోవర్ధన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మున్నూరు కాపు సంఘం నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మాజీ శాసనసభ సభ్యులు, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ యూత్ విభాగం అధ్యక్షులు దేశెట్టి శివ పాల్గొని శాలువతో సత్కరించి, పూల బొకేలు అందించి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మీరు కోరుకున్నవన్నీ ఆ భగవంతుడు నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...

## జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఢిల్లీలోని భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి జాతీయ కౌన్సిల్ సమావేశంలో జిల్లాకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో ఎన్డీఏ కూటమి 400 సీట్లు సాధించి, కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా బిజెపి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ, జేపీ నడ్డా దిశ నిర్దేశం చేయనున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుండి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జాయింట్ కన్వీనర్ మల్లికార్జున్, సీనియర్ నాయకులు ఆరుముళ్ళ పోషం లు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-




రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజారమేష్ మాట్లాడుతూ, భగవంతుని ఆశీస్సులతో కేసిఆర్ నిండు నూరేళ్ళ సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకున్నారు. కేసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అనేకమంది విద్యార్థులను, నాయకులను కలుపుకొని పోరాడి, చివరకు కేసిఆర్ చావు నోట్లో తలపెట్టి, ప్రాణ త్యాగానికి సిద్ధపడిన వేళ, అసాధ్యం అనుకున్న ప్రత్యేక రాష్ట్రం సుసాధ్యం చేసినటువంటి పోరాట యోధుడైన కేసీఆర్ ను తెలంగాణ బాపు అని చెప్పడంలో చాలా గర్వంగా ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ కలలు నెరవేర్చిన కేసీఆర్ ను ఎల్లప్పుడూ గౌరవించుకోవాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత అనేక మంది కేసీఆర్ ను సోషల్ మీడియా వేదికలలో ఘోరమైన పదజాలం వాడుతూ విమర్శించడం చాలా బాధాకరమని, దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతరుల మీద ఆధారపడే వ్యక్తులు నేడు సోషల్ మీడియా వేదికలలో ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి, మాట్లాడడం సమాజానికి నష్టం చేకూరుస్తుందని తెలిపారు. చాలామంది రాష్ట్రంలో జరిగినటువంటి అభివృద్ధి చూడడం మానేసి, తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తుల మాటలు పట్టుకోవడం చాలా బాధాకరమని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ పది సంవత్సరాలు పరిపాలించిన తెలంగాణను, కేసిఆర్ కంటే ముందున్న తెలంగాణను పక్కపక్కన పెడితే ఎంత మేరకు అభివృద్ధి జరిగిందో అందరికీ కళ్ళ కట్టినట్లు అర్థమయ్యి, నిజాలు అందరికీ అర్థమవుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు వెళ్లాలంటే ప్రజలంతా ఖచ్చితంగా కేసీఆర్ తోనే సాధ్యమని నమ్ముతున్నారని, త్వరలోనే కేసీఆర్ కు రాష్ట్ర ప్రజలు పట్ట కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు కంభంగోని సుదర్శన్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, పారిపెల్లి తిరుపతి, అలుగుల శ్రీలత సత్తయ్య, జిలకర మహేష్, గడ్డం సంపత్, గడ్డం విజయరాజు, మూర్తి, కోఆప్షన్ సభ్యుడు కుమార్, కార్యాలయ ఇంచార్జ్ గోపతి రాజ్యం, యువనాయకులు రామిడి లక్ష్మీకాంతం, శేఖర్, రవీందర్, శివ, కరుణాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కుల గణన చేపట్టింది

### బాణాసంచా కాల్చి సంబరాలు చేసిన నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టింది.బాలనగర్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపడతామని తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం ద్వారా ఆమోదించిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి అభిషేకం చేయాలని టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కుల గణన చేపట్టి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమాజంలో ఉన్నత స్థితిలో జీవించడానికి మంచి అవకాశాలు కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ త్వరలోఉద్యోగనియామకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో బాణా సంచా కాల్చి సంబరాలు చేసారు. అందువలన ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బండి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలోఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి,బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, అన్ని డివిజన్ ప్రెసిడెంట్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకురాళ్లు అభిమానులు పాల్గొన్నారు....

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

### మంజూరు చేయాలి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

### శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాలి..

### వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని,సంబంధిత అధికారులకు చేపట్టే అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికలు సిద్ధం చేసే విధంగా ఆదేశించాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడే విధంగా తగు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ని కలిసి వినతిపత్రాన్ని అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్...

## కుల గణన బిల్లు ఆమోదం హర్షనీయం

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:



రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో బీసీల కుల గణన సమగ్ర బిల్లు పెట్టి, ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ తెలిపారు. శనివారం పట్టణంలోని సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముందుగా బిల్లుపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ బిల్లుతో బిసి లకు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, ఉపాధి అవకాశాలలో మేమెంతో మాకంతా అనే వాటా దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కుల గణన తీర్మానం చేసి, ఆమోదించడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డ వివేక వెంకటస్వామికి, అదేవిధంగా కులగణనపై పోరాటం చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా యువజన అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన విభాగం చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల సతీష్, మండల ఇంచార్జ్ ఎండి జమాల్, నాయకులు శ్రీనివాస్, చోటు, వినయ్, నిఖిల్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి బిఆరెస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





మాజీ ముఖ్యమంత్రి, బిఆరెస్ అధినేత కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలను ఎడపల్లి మండల బిఆరెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈమేరకు మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ లో ఎంపీపీ శ్రీనివాస్, బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీరాం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.అనంతరం పండ్లపంపిణి చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ సాధకుడు, అపర భగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించామన్నారు. కేసీఆర్ వంద సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేరేడి శ్రీరామ్,ఎంపీటీసీలు షేక్ షేక్ బాబా,వనజనాగరాజ్, గుంజరి మనిషా రెడ్డి, పద్మా ముత్తన్న, మందసంజీవ్,ఆకుల శ్రీనివాస్,ంవీందర్ గౌడ్, ఎంబ రాజేశ్వర్, సురేష్, శ్రీనివాస్ ,గైనిపోచయ్య, సదానంద్, బాబర్, ఇస్తారీ, ఆసిఫ్, సాదిక్, లయక్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగ్స్ బుక్స్ పంపిణీ.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తిరుమలాపురం గ్రామంలో యుపిఎస్ స్కూల్ నందు పీపుల్ హెల్ప్ చిల్డ్రన్ ఎన్జీవో సంస్థ హైదరాబాద్ వారు యూపీఎస్ స్కూల్ నందు చేరిన మైగ్రేటెడ్ చిల్డ్రన్ కొరకు స్కూల్ బ్యాగ్స్ బుక్స్ , భోజనం చేయు కొరకు ప్లేట్స్ ,రాగిజావ కొరకు జగ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ నాగులవంచ కాంప్లెక్స్ స్కూల్ హెచ్ఎం కనపర్తి వెంకటేశ్వర్లు , స్కూల్ హెచ్ఎం బాబురావు , స్కూల్ టీచర్స్ అబ్జల్ జానీ ,స్వాతి, సిఆర్పి పద్మజ, అంగన్వాడీ టీచర్ నాగ సీతారత్నం గ్రామపంచాయతీ కార్యదర్శి, పిహెచ్సి టీమ్ మెంబర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
18-02-2024


## రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి పరుస్తా

### భువనగిరి మున్సిపల్ కమిషనర్ పి.రామాంజనేయుల రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన పి రామాంజనేయుల రెడ్డి శనివారం కమిషనర్ గా పదవి బాధ్యతలను చేపట్టారు. అనతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరబాద్ లోనిఅతని స్వగృహంలో గౌరవ పూర్వకంగా పూలబొక్కా ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీకి ఘన చరిత్ర ఉందన్నారు. మున్సిపాలిటీ రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి పరిచేందుకు తన సిబ్బంది సహాయ సహకారులతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



బోధన్ పట్టణంలో మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గంగారాం, కొంద్ర పద్మ, దూప్ సింగ్, అశ్వక్, యువజన అధ్యక్షుడు శంకర్ గౌడ్, నాయకులు లింగారెడ్డి, మేడి రవి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఏడుపాయల వన దుర్గమాత ఆలయం ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి ఆలయ అధికారులు చైర్మన్ కమిటీ సభ్యులు కుంభంతో స్వాగతం పలికారు. తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ అభివృద్ధి పరిరక్షణ కోసం పోరాడేలా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఏడుపాయల ప్రధాన అర్చకులతో ఎమ్మెల్సీ షేరు సుభాష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మధ్య కేక్ కటింగ్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై తెలంగాణ లాంగ్ లీవ్ కేసీఆర్ నినాదాలతో ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి అనుచరులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం మెదక్ జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ సేరి సుభాష్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, పట్టణ, గ్రామీణ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసిన కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఎల్లకాలం ఆరోగ్యంగా ఉండాలని, టిఆర్ఎస్ పార్టీని శక్తివంతంగా తయారు చేసి తెలంగాణను పరిరక్షించాలని, ఏడుపాయల దుర్గమ్మను మొక్కుకున్నారని, తెలంగాణ ఏ విధంగా అయితే కేసీఆర్ సాధించారు. అభివృద్ధి కోసం ఎంత పరితపించారో తెలంగాణ కోసం అలాగే నిలబడి కొట్లాడుతారని ఎమ్మెల్సీ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమాలలో ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, మెదక్ పట్టణ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, జయరాజు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు సోములు, పాపన్నపేట మండల సర్పంచులు జగన్, శ్రీనాథ్, మల్లేష్, సంజీవరెడ్డి, వెంకట్రాములు, శ్రీనివాస్, డైరెక్టర్లు సిద్ధ రాములు, యాదవ్ గౌడ్, పార్టీ నాయకులు బాపారావు, శ్రీనివాస్ గౌడ్, బాబా గౌడ్, సాయి రెడ్డి, భాస్కర్, కౌన్సిలర్ కృష్ణ గౌడ్, రాజారెడ్డి, ఆర్కే శ్రీను, మామిండ్ల ఆంజనేయులు, పార్టీ అధ్యక్షుడు గంగాధర్, ఆవేలి ఘనపూర్ మండల సర్పంచులు దేవా గౌడ్, యాదిరెడ్డి, మహిపాల్ రెడ్డి, సాయ గౌడ్, దార్ల సాయిలు, శ్రీను నాయక్, ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల మానిక్ బండార్ నుండి దాస్ నగర్ వెళ్ళే జాతీయ రోడ్డు పై,గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుప్రమాదంలో మరణించినట్లు మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపారు. అయన తెలిపినప్రకారంవివరాలు ఇలాయున్నాయి.మానిక్ బండార్ నుండి దాస్ నగర్ వెళ్ళె రోడ్డుపై, గుర్తు తెలియని వ్యక్తి, గుర్తు తెలియని వాహనం డీకొట్టటముతోమృతి చెందినట్లు తెలిపారు.మృతుడు తెల్లని ఆఫ్ బనియన్, బ్లూ కలర్ గీతల లుంగీ, దరించియున్నాడని,డెడ్ బాడిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికిమార్చురికి తరలించామని, తెలిపారు.

## ఎడపల్లి నూతన తహసీల్దార్‌గా కె ధన్వాల్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల నూతన తహసీల్దార్‌గా కె ధన్వాల్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ మోతి సింగ్ బదిలీపై వర్ని మండలానికి వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో నవీపేట్ మండల తహసీల్దార్ గా పనిచేస్తున్న కె ధన్వాల్ ఎడపల్లి మండలానికి వచ్చారు. ఈ మేరకు తహసీల్దార్ ఆఫీసు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఎడపల్లి మండలంలోని రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు. మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు వెల్లువెత్తిన అభినందనలు

### మంజులను అభినందించిన సెర్ప్ బ్యాంక్ అధికారులు





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:
ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ వివోఏగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న పంతిని గ్రామానికి చెందిన కోదాటి మంజులను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, ఐనవోలు, మండలాల సెర్ప్, బ్యాంక్ అధికారులు, వివో ప్రతినిధులు స్వయం సహాయక బృందాల లీడర్లు, సభ్యులు శుక్ర, శనివారాల్లో వేర్వేరుగా తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువలతో ఘనంగా సత్కరించి మెమెండాలను అందజేశారు. మండలంలోని పంతిని గ్రామంలో శనివారం నిర్వహించిన సాయిరాం, శ్రీరామ్ గ్రామైక్య సంఘాల సమావేశాల్లో సభ్యులు వివోఏ మంజులకు రాష్ట్రస్థాయిలో ఎక్కడ ఎవరికీ లేని ప్రాధాన్యతను జిల్లా అధికారులు ఆమె పేద మహిళలకు చేసిన మెరుగైన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బాల, ఐనవోలు, వర్ధన్నపేట ఏపీఎంలు రాజకుమార్, వేణు మాట్లాడుతూ... వివోఏ మంజుల వృత్తి దైవంగా భావించి పేద మహిళలకు నిత్యం అందుబాటులో ఉండి వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పరచుటకు అంకిత భావంతో పనిచేయడం వల్లనే తనకు తగిన గుర్తింపు లభించిందని ఆమె సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ మంజులను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెర్ప్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, వీర్ల వేణు, అశోక్, మోహన్, బాబు, గోలి కొమరయ్య, రమేష్, బాబు, స్వామి, అనిల్, వివో ప్రతినిధులు, మదూరు జ్యోతి, సట్ల లక్ష్మీ, భవాని, బాల్య రజిత, కాపర్తి రాజేశ్వరి, మదూరి సంధ్యారాణి, బరిగల సుజాత బరిగల శారద, కల్లెపు విజయ, సట్ల రాజేశ్వరి, ముంజ మణిలా, ఎమ్మెస్ సిబ్బంది, రేవతి, మురళి, స్వయం సహాయక బృందాల ప్రతినిధులు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- రేణుక హై స్కూల్ ల్లో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి ఈ రేణుక ఒకేషనల్ కాలేజీల్లో కూడ ప్రిన్సిపాల్‌గా ఎలా విధులు నిర్వహిస్తారు?
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న జిల్లా (ఆర్. ఐ. ఓ.) నోడల్ అధికారి..
- ఏ.ఐ. ఎస్ .బి. జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్






టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎలారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఇష్టానూసారంగా వ్యవహారిస్తునరాని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎలారెడ్డి మండలం కేంద్రంలో ఉన్న రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ పూర్తి అయి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తమ తమ టీ.సీ.లు మేమేల కోసం వస్తే ఈ కళాశాలలో చెలించవాల్సిన పీజులను పూర్తి స్థాయిలో చెలించినప్పటికి ఆయా సర్టిపికెట్స్ ఇవ్వాలంటే 3 వేల నుంచి 6 వేల రూపాయల వరకు చెలించవాల్సిందేనని ఈ కళాశాల యాజమాన్యం డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై జిల్లా ఆర్ ఐ ఓ నోడల్ అధికారి విద్యార్థులకు టీ.సీ.లు కానీ మేమేల విషయంలో అందించేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశాలు జరిచేసినప్పటికీ ఈ కళాశాల యాజమాన్యం మాత్రం అమలుకు నోచుకోవడం లేదని ఆయన తెలిపారు.పర్మిషన్ ఒక చోట ఉంటే పాఠాలు మాత్రం పక్కనే ఉన్న రేణుక హై స్కూల్ రేకుల షెడ్డులో ఎలా చెప్తారు అన్ని ఆయన ప్రశ్నించారు .రేణుక హై స్కూల్లో ప్రిన్సిపాల్ గా నిర్వహిస్తున్న ఓ వ్యక్తి పక్కనే ఉన్న రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో కూడ ప్రిన్సిపాల్ గా ఎలా విధులు నిర్వహిస్తారు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కళాశాలల్లో అయితే అర్హులైన లేక్చరర్లతో విద్యాబోధన చేపడుతలేరని దీని వలన విద్యార్థులకూ పాఠాలు అర్థం కాకా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు . ఫైర్ సెప్టీ,ప్లే గ్రౌండ్,కంప్యూటర్లు, సరైన సదుపాయాలు లేవని ఆయన అన్నారు.అసలు ఇది పాఠశాలనా ,కళాశాలనా, అన్ని విద్యార్థులు వారి తల్లీ,తండ్రులే ఆచార్య పడుతున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల దెగ్గర నుంచి ఇష్టం వచ్చినట్లు విచ్చాలవిడిగా అధికాపిజులు వాసులు చెంస్తూన్నారని ,ఈ కళాశాలలో అర్హులైన లెక్చరర్లు లేక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై ఆర్ ఐ ఓ నోడల్అధికారి, జిల్లా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేసి ఈ కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఆయన జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. లెని పక్షంలో తమ విద్యార్థి సంఘం అధ్యర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నూ, జిల్లా ఇంటర్ మీడియాట్ ఆఫీస్ లను ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రూర్బన్ నిధులతో కళ్యాణమండప నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం పరిసరాల్లో రూ.78 లక్షల నిధులతో రూర్బన్ పథకంలో భాగంగా నిర్మించబోయే కల్యాణ మండపం నిర్మాణానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శనివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం గుట్ట క్రింద భాగంలో రూర్బన్ పథకంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా ధనముతో 78 లక్షల రూపాయల నిధులతో కల్యాణ మండపం నిర్మాణం జరగబోతోందని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ఈ కల్యాణ మండపం కు నిధులు మంజూరు అయ్యాయని స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం ఈ కల్యాణ మండపం నిర్మాణం వల్ల మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు వివాహాలకు,శుభకార్యాలకు అనువుగా ఉంటుందని అన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎడపల్లి మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ నెల19 న విగ్రహం ప్రారంభోత్సవం ఉండగా అనివార్య కారణాల వల్ల తాను హాజరు కాలేకపోతున్నానని అన్నారు. గ్రామ యువకులు, గ్రామస్తులు నాయకులు పార్టీలకతీతంగా శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు థాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు బిల్ల రామ్మోహన్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితయాదవ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటీ లింగం, సొసైటీ చైర్మన్ లు, పలువురు మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోమియోపతితో మెరుగైన ఆరోగ్యం

### ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:





హోమియోపతి వైద్యం, మందులతో దీర్ఘ కాలిక వ్యాధులు నయమవుతాయని, మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని డాక్టర్ కేర్ హోమియోపతి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ మల్లేష్, ఆసుపత్రి మేనేజర్ రజిత లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ కేర్ హోమియోపతి ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం వాల్ పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుడు మల్లేష్, మేనేజర్ రజిత లు మాట్లాడుతూ, డాక్టర్ కేర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో గోదావరి తీరంలో ఫిబ్రవరి 20 నుంచి ఏర్పాటు చేయనున్న ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో మహిళలకు, అన్ని వయస్సుల ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలని, హోమియోపతి వైద్యంలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స ఉంటుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల బారి నుండి ఉపశయనానికై మంచిర్యాల పట్టణంలోని ఐబీలో కల ఆసుపత్రి ని సందర్శించాలని సూచించారు. ప్రస్తుత కరోనా వ్యాప్తికి ఈ మందులు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సామాజిక వేత్త అబ్దుల్ రహీమ్, గీట్ల సుమిత్, శ్రీనివాస్, ప్రణయ్, వేదాంతం శ్రీనివాస్, గోవర్ధన్, వెంకటేష్, రాజు, కవిత, గీత తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
18-02-2024


## విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా వేల్పుల మురళీధర్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త – మంచిర్యాల జిల్లా ప్రతినిధి:




విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్, విఏసిసి రాష్ట్ర అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన సీనియర్ న్యాయవాది, సామాజి కవేత్త వేల్పుల మురళీధర్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కౌన్సిల్ చైర్మన్ డా రాజలింగు మోతె, అడ్వకేట్ తెలిపారు. ఈ మేరకు శనివారం నియామక ఉత్తర్వులను రామకృష్ణాపూర్ పట్టణంలోని కౌన్సిల్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌన్సిల్ బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలని, అవినీతిని, సాంఘిక దురాచారాలను నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పోలీస్, ప్రెస్ మీడియా సమన్వయంతో నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు.

## స్థలం కబ్జా, వ్యతిరేకించినందుకు కుల బహిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి



బీబీపేట్ మండల కేంద్రంలోని సయ్యద్ తలేఆలి ఖద్రి అలియస్ ఖాలెద్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పూర్వం నుండి అనాదిగా ఉన్న తన సొంత ఖాళీ స్థలం ఆక్రమించే ప్రయత్నంలో ఆయన వ్యతిరేకించిన కారణంగా తనను కుల, సంఘం నుండి బహిష్కరించారని బీబీపేట్ మండల కేంద్రానికి చెందిన ఖాలెద్ ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఎవరు మాట్లాడకూడదని మాట్లాడిన వారికి పదివేల రూపాయలు దండగ వేస్తామని తనతో ఎవరైనా మాట్లాడినట్టు చూసి చెప్పిన వారికి 1000 రూపాయలు నజరానా ఇస్తామన్నట్టుగా ఆయన తన ఆవేదనను విలేకరుల ముందు వ్యక్తపరిచారు. ఈ విధంగానైనా నాకు న్యాయం జరుగుతుందని నమ్మకంతో మీడియాని ఆశ్రయించానని ఆయన తెలిపారు.

## బాధితునికి సెల్ఫోన్ అందించిన రాయపర్తి పోలీసులు

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఐత లక్ష్మణ్ అనే వ్యక్తి గత సంవత్సరం ఆగస్టు 31వ తేదీన ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. సదరు వ్యక్తి రాయపర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వడ్డె సందీప్ కుమార్ పోర్టల్ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫిబ్రవరి 17 శనివారం బాధితుడికి అందించారని ఎస్ ఐ తెలిపారు దీంతో బాధితుడు అయిత లక్ష్మణ్ ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశాడు.

## మాదిగ, మాదిగ ఉప కులాల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ**

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ**



టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ఎస్సీ వర్గీకరణకై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగాసూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో ఈనెల 27 న జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల జిల్లా సదస్సు ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటు లో చట్టబద్ధ కల్పించాలని ఎన్నో పోరాటాలు చేస్తున్నాం కానీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో చట్టబద్ధ కల్పించకుండా దాటవేసే ధోరణి ప్రదర్శిస్తున్నాడన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ప్రతాపం చూపిస్తామని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు అవిశ్రాంతంగా పోరాడుతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ముఖ్యఅతిథిగా ఈ సభకు హాజరవుతున్నారని మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు, విద్యావంతులు, మేధావులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు వంగాల వెంకన్న, జిల్లా నాయకులు పోతరాజు వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కనుక ప్రశాంత్,గుడపురి ఉపేందర్, అరవింద్, ఒగ్గు వినోద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల కన్నా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుప్రీం

- సంస్థాగతంగా పార్టీ బలోపేతంగా ఉంటేనే ప్రభుత్వం ఏర్పాటు చేయకల్గినాం
- కాంగ్రెస్ పార్టీ ముందు అందరూ సమానులే
- డిసిసిలు విన్నవించుకున్న విషయాలను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా
- త్వరలోనే ఏఐసీసీ ఆదేశాలు జారీ చేస్తుంది
- దీప దాస్ మున్షి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్

టైమ్స్ ఆఫ్ వార్త – ప్రత్యేక ప్రతినిధి



ఏ రాష్ట్రంలో అయినా కాంగ్రెస్ పార్టీ సవస్థా గతంగా బూత్ స్థాయి నుండి బలోపేతంగా ఉంటేనే ప్రభుత్వాలు ఏర్పడతాయని కేరళ, లక్షదీప్ మాజీ కేంద్రమంత్రి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీప దాస్ మున్షీ అన్నట్లు తెలిసింది. శుక్రవారం గాంధీ భవన్లో తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో ఆమె సమావేశాని నిర్వహించినట్లు తెలిసింది. ఈ సమావేశానికి 25 జిల్లాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు వారు నిత్యం పార్టీ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీప దాస్ మున్షి తో విన్నవించుకున్నట్లు తెలిసింది. అంతేగాక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికైన ఎమ్మెల్యేలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ప్రమేయం లేకుండానే వారికి వారే వారికి నచ్చిన వారికి పార్టీ లో చేర్చుకొని కండువాలు కప్పుతున్నారని దీపదాస్ మున్షీ తో వారు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అంతేగాక తమను కరివేపాకుల చూస్తున్నారని ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆమెతో వాపోయినట్టు విశ్వసనీయ సమాచారం. ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆమెతో విన్న వించుకున్న విషయాలన్నీటిని విన్న అనంతరం వారిని ఉద్దేశించి దీప దాస్ మున్షి మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికారంలో లేని సమయంలో ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో ముఖ్య పాత్ర వహించడంతోనే పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు, మంత్రులు,ముఖ్య మంత్రులు గా కాగల్గినారని, అటువంటి ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను చిన్న చూపు చూడరాదని దీప దాస్ మున్షి వారితో వివరించినట్లు తెలిసింది.

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు జిల్లా పార్టీ అధ్యక్షులను కనీస సమాచారం ఇవ్వకుండా ఇతరేతర పార్టీలకు చెందిన వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం, వారికి కండువాలు కప్పడం వంటి చర్యలు పార్టీ ప్రోటోకాల్ కు విరుద్ధమని దీప దాస్ మున్షి తెలిపినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్నికైన ఎమ్మెల్యేలకు అవస రం లేనట్లు ఎలా వ్యవహరిస్తారని ఆమె వా పోయినట్లు తెలి సింది. జరగబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్లమెంట్ నియోజక వర్గాలలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ ఆశావాహుల పేర్లు సూచించాలని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అదేశాలు జారీచేసింది, అందుకు అనుగుణంగా తాము కొన్ని పేర్ల తో కూడిన లిస్ట్ ను అధిష్టానానికి అందించడం జరిగిందని డిసిసిలు దీప దాస్ మున్షి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అయితే టీపీసీసీ జారీ చేసిన ప్రకటన మేరకు ఆశావాహులు వారికి వారే గాంధీభవన్లో దరఖాస్తు చేసుకోవాలని తదనంతరం కోరినట్లు డిసీసీ లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల దృష్టికి తీసుకెళ్లినట్లు విశ్వసనియ సమాచారం. అందుకు ఆమె స్పందిస్తూ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ముందు ముఖ్యమం త్రులు అయినా, మంత్రు లైన ఎమ్మెల్యేలు అయినా అందరూ సమానమే అని తెలిపినట్లు తెలిసింది. పార్టీ సంస్థ గతంగా పటిష్టంగా ఉండి కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి నందులకే పార్టీ అధికారంలోకి రాగలిగిందని ఆమె డిసిసి లతో తెలిపినట్లు తెలిసింది. అంతేకాక పార్టీ వార్ రూం పనిచేస్తున్నవారు వారికి కావలసిన సమాచారానికి, బూత్ స్థాయి నుండి పార్టీ కి కావలసిన డేటాను ఆయా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మాత్రమే తెప్పించుకోవాలని డిసీసీలు మాత్రమే బాధ్యులని, ఎమ్మెల్యేలు కాదని ఆమె తెలిపినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి ప్రతినిధులని, కాంగ్రెస్ పార్టీని సవస్తాగతంగా నిత్యం బలోపేతం చేసేది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి పార్టీ కార్య కర్త పై ఉందని, అప్పుడే ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుందని ఆమె తెలిపినట్టు తెలిసింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమావేశంలో హాజరైన అధ్యక్షులు తమ దృష్టికి తెచ్చిన విషయాలన్నిటిని తాను జాతీయ నాయకులు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లి సమగ్రంగా చర్చించి తదుపరి చర్యలు తీసుకునేందుకు ఎఐ సి సి నుండి ఆదేశాలు జారీ చేయిస్తానని తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీప దాస్ మున్షి వివరించినట్టు తెలిసింది.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.కలెక్టర్ గా బిక్కి రేణుక,డీఈఓగా నక్కల మేఘన, ఎమ్మార్వో బి.కల్పన, ఎంపీడీవో జి.గాయత్రి, ఎంఈఓ బి గౌతమి, ప్రధానోపాధ్యాయులుగా బి.సుమన్, సర్పంచ్ బి రామ్ చరణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా విద్యార్థులు తమ తమ పాత్రను పోషించి అలరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి చాంప్లా నాయక్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కే నర్సయ్య,స్నేహలత,వర్దెల్లి కృష్ణయ్య,రవీందర్,కొండ వెంకన్న,ఎన్ వెంకన్న,సీనయ్య,అశోక్,రెహానా బేగం,మాధవి,సునంద,ప్రశాంతి,లలిత,సంపత్ కుమార్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**సుప్రియను సన్మానించిన సూర్యాపేట జడ్పిటిసి జీడి బిక్షం**

తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న అదే గ్రామానికి చెందిన వేములకొండ సుప్రియ ఇటీవల ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో అండర్–14 విభాగంలో జరిగిన జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు తిమ్మాపురం గ్రామవాసి, సూర్యాపేట జెడ్పిటీసీ జీడి బిక్షం శనివారం సుప్రియను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్థుల సౌకర్యార్థం వాలీబాల్ పోల్స్ కు తన వంతు సహాయంగా రూ.5 వేలు పాఠశాలకు అందజేశారు.

## నాగులవంచ దగ్గర పట్టాలు తప్పిన గూడ్స్ రైలు





టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్లో సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు.ఖమ్మం నుండి విజయవాడ వైపు వెళ్తుండగా ఘటన జరిగింది .దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది .దీంతో పలు రైల్వేస్టేషన్లో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడినారు. మరమ్మతులసిబ్బంది వచ్చిన తర్వాత యధా ప్రకారం రైలు నడిచినాయి.

## అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..!

**సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సీ**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్నగూడూరు సబ్ ఇన్స్పెక్టర్ జె. ఝాన్సీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చిన్న గూడూరు మండలంలోని జయ్యారం గ్రామం నుండి ఏటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని కావున ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న వరంగల్ జిల్లా సిపిఓ జీవ రత్నంను సన్మానించిన టీఎన్జీవోస్ నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో వరంగల్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేస్తూ, బదిలీపై నారాయణపేట జిల్లాకు వెళుతున్న సిపిఓ జీవరత్నంను వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం గత మూడు సంవత్సరాలుగా వరంగల్ జిల్లాలో పనిచేసేన ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. విధి నిర్వహణలో కిందిస్థాయి ఉద్యోగులకు ఆదర్శంగా ఉంటూ తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకున్నాడని కొనియాడారు. అదేవిధంగా జిల్లాకు బదిలీపై వచ్చిన ముఖ్య ప్రణాళిక అధికారి గోవిందరాజులు గారికి స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు గద్దల రాజు, జిల్లా గణాంకాధికారి ఉష, డిఎస్ఓ లు రమేష్ చంద్ర, సుభాష్, ప్రభాకర్, వెంకట్రావు, దుర్గరాజు, ఏఎస్ఓ లు సతీష్, శ్రీదేవి, వెంకన్న, సుగుణ, రవళి, అనిల్, లక్ష్మారెడ్డి, రాజ్ కుమార్, కల్పన, పవన్ కుమార్, జిల్లా బాధ్యులు రామకృష్ణ, భరత్, కుమార స్వామి, కార్యాలయ ఉద్యోగులు జ్యోతి, సువర్ణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడుఅధినేత కేసిఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేకు కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ చిన్నగూడూరు మండల ప్రధాన కార్యదర్శి కర్రే ధారసింగ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె చెన్నయ్య మండల ఉపాధ్యక్షుడు గాడిపల్లి జనార్ధన్ కేసముద్రం మార్కెట్ మాజీ డైరెక్టర్ పిల్లి శ్రీరాములు గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ము మల్లయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి ఉప్పలయ్య టిఆర్ఎస్ నాయకులు వెంకన్న గంగారబోయిన యాదగిరి నాగరాజు రామచంద్రు గౌరీ శంకర్ అంజయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
18-02-2024



## రైతుల సమస్యలపై దిగివచ్చిన కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించేందుకు అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. చర్చల కోసం రైతు సంఘాల ప్రతినిదుల పేర్లను కూడా కమిటీ కోరే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. రైతుల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ రంగంలో పని చేస్తున్న ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో సహా వాటాదారులతో చర్చలు అవసరమని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ప్రస్తుతం పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభు ఖనౌరీ పాయింట్ల వద్ద రైతులు నిరసన తెలుపుతున్నారు. అక్కడే క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. కీలక డిమాండ్ అయిన ఎంఎస్‌పికి చట్టపరమైన హామీ ఇవ్వడంపై కేంద్రం ఆర్డినెన్స్ తీసుకురావాలని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ శనివారం డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద్ రాయ్ రైతు నేతలతో మూడుసార్లు చర్చించారు. ఆదివారం నాలుగో విడత చర్చించనున్నారు.

## తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం

(మొదటిపేజీ తరువాయి)

ఇన్స్పెక్టర్లు, 23 మంది రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లు, ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు బదిలీ అయ్యారు. ఇదిలా ఉంటే.. నిన్న రాష్ట్రంలో డీఎస్పీల బదిలీలు కొనసాగాయి. తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పని చేస్తోన్న 95 మంది డీఎస్పీలను బుధవారం బదిలీ చేయగా.. తాజాగా గురువారం మరో 26 మంది డీఎస్పీలను బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం హెూంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారం హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులను బదిలీ చేశారు. మూడేళ్లుగా ఒకేచోట పని చేస్తోన్న, సొంత జిల్లాల్లో పని చేస్తోన్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ గత డిసెంబర్‌లో ఆదేశించింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం.

## కులగణన ఎలా చేస్తారు..?

(మొదటి పేజీ తరువాయి)..

కేటాయించాలి సూచించారు. అందరికీ ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు అతీగతీ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. కౌన్సిల్ లో తాము ప్రశ్నిస్తే కూడా మంత్రులు జవాబు చెప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ వ్యతిరేక చరిత్ర అని మండిపడ్డారు. మండల్ కమిషన్ సమయంలో పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాదడారని చెప్పారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేసిందని, కానీ నివేదిక మాత్రం బయటపెట్టాలని తెలిపారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తమ లాంటి వాళ్లం ప్రశ్నిస్తే బీసీలు ఇప్పుడే గుర్తొకొచ్చారా కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు, మరి రాహుల్ గాంధీకి బీసీలు ఇప్పుడే గుర్తుకొచ్చారా..? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతుండడాన్ని ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఒకే కుటుంబ దగ్గర ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 2011లో దేశవ్యాప్తంగా చేపట్టి కులగణన వివరాలు గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా..? అని ప్రశ్నించారు. కులగణన చేసిన తర్వాత మూడేళ్ల పాటు యూపీఏ అధికారంలో ఉండిందని అయినా ఆ నివేదికను బహిర్గతం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకుచితమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీలనే అమలు చేయాలని తాము అడుగుతున్నామని, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం, బడ్జెట్ లో ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించడం, కులగణన వంటి హామీలను గుర్తు చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో యూత్, ఎస్సీ, ఎస్టీ, రైతు డిక్లరేషన్ల గురించి కూడా ప్రశ్నిస్తామని, కానీ బీసీ అంశాలు కాలపరిమితితో కూడడుకున్నవి కాబట్టి ఇప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో లేదని, ఇంకా ప్రశ్నిస్తూ కాలయాపన చేస్తామనుకుంటే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. ప్రభుత్వం ఉన్నది పరిష్కరించడానికని, బీసీ అంశాలపై బీసీ నాయకులను పిలిచి మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వానికి సూచన చేశారు. అసెంబ్లీ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన్ చారి మాట్లాడుతూ... బ్రిటీష్ హయాంలో 1931లో చివరిసారిగా కులగణన జరిగిందని, కానీ స్వతంత్ర భారత దేశంలో వెనుకబడిన వర్గాల లెక్కలు తీయకపోడం దారుణమన్నారు. బీసీలకు రావాల్సిన న్యాయపరమైన వాటా రావాలని పదేపదే అడుగుతున్నా కూడా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కులగణన తీర్మానానికి అన్ని పార్టీలు మద్ధతు పలికినా కూడా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వ్యంగ్యంగా మాట్లడడం శోచనీయమన్నారు. కులగణనపై అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందే కులగణన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కులగణనకు చట్టబద్ధత కల్పించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. విలేకరుల సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు బొల్ల శివశంకర్, తాడూరి శ్రీనివాస్, రాజారాం యాదవ్, ఆలకుంట్ల హరి, కోల శ్రీనివాస్, ఆర్వీ మహేందర్ విజేందర్ సాగర్, ఏల్చల దత్తాత్రయ, గీతా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)..




వ్యాప్తంగా ఆయా పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఓ వైపు ఎన్డీఏ.. ఇంకోవైపు ఇండియా కూటమి ఎన్నికల్లో గెలుపు కోసం ప్రణాళికలు రచిస్తున్నాయి. తాజాగా దేశ రాజధాని ఢిల్లీ వేదికగా కమలనాథులు సమావేశమయ్యారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలుపొందడం కోసం ఏం చేయాలన్నదానిపై మేథోమదనం చేస్తున్నారు. ఇప్పటికే మోడీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమికి 400 సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఇంకోవైపు విపక్ష పార్టీలు కూడా ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. కానీ.. వారిలో ఐక్యత లోపించింది. ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్, ఆప్, సమాజ్‌వాదీ పార్టీలు కూటమిలో ఉన్న కూడా సొంతంగా బరిలోకి దిగుతున్నారు. దీంతో బీజేపీని ఎదుర్కొనేందుకు ఏర్పడ్డ కూటమి కాస్తా బలహీ నపడింది. ఇండియా కూటమిలోని అనైక్యతను క్యాష్ చేసుకునేందుకు కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాలి.ఇక కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర అంటూ దేశ వ్యాప్తంగా తిరుగుతున్నారు. ఈ యాత్ర కాంగ్రెస్‌కు ఎంత మైలేజ్ ఇస్తుందో వేచి చూడాలి.

# కోర్టుకు వర్చువల్‌గా హాజరైన కేజ్రీవాల్

### మద్యం కేసులో ఈడీ ఫిర్యాదుపై విచారణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : మద్యం కుంభకోణంకేసుకు సంబంధించిన వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణకు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఫిర్యాదుపై కోర్టు ఇటీవల సమన్లు ??జారీ చేసింది. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున నేటి విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోర్టును కేజ్రీవాల్ కోరారు. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని తెలిపారు. ఇందుకు అంగీకరించిన కోర్టు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో ఈడీ ఇచ్చిన నోటీసులకు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎంకు సమన్లు ఇచ్చింది. ఈ క్రమంలోనే ఆయన నేడు కోర్టు ఎదుట వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.ఇటీవల కేజ్రీవాల్‌కు ఈడీ మరోసారి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 19న విచారణకు రావాలని నోటీసులిచ్చింది. అంతకుముందు ఐదుసార్లు విచారణకు పిలవగా.. అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజరయ్యారు. కాగా.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సీబీఐ గతేడాది ఏప్రిల్‌లో కేజ్రీవాల్‌ను 9 గంటలు ప్రశ్నించారు. ఇప్పుడు ఈడీ నమోదు చేసిన కేసులోనూ సమన్లు అందాయి. ఇదే కేసుకు సంబంధించి ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఇదిలా ఉండగా.. కేజ్రీవాల్ ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరగనుంది. అనంతరం దీనిపై ఓటింగ్ కూడా చేపట్టనున్నారు. తప్పుడు కేసులు బనాయించి ఇతర రాష్ట్రాల్లోని పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ప్రభుత్వాలను పడగొట్టడం మనం చూస్తున్నామని ఆరోపించారు. మద్యం పాలసీ కేసు సాకుతో ఆప్ నేతల్ని అరెస్టు చేయాలని వారు భావిస్తున్నారని అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ వీడిపోలేదని



ప్రజలకు చూపించేందుకు అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతునట్లు తెలిపారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల




దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో నూతన బాధ్యతలు స్వీకరించిన నక్కల.చెన్నకేశవులు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య, ఉపాధ్యక్షుడు పులిపంపుల సురేష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత నిఖిల్,కోశాధికారి మారేపల్లి మురళి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిలకర కిషన్,నాయకులు నా రెడ్డి నర్సిరెడ్డి,పులి పంపుల నవీన్,తదితరులు.

## మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న ఝాన్సిరెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల



మేడారం వెళ్లే మార్గమధ్యంలో తొలుత గట్టమ్మతల్లిని దర్శించుకొని అక్కడి నుంచి మేడారం వెళ్ళి శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకొని మొక్కులు చెలించిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ ఝాన్సి రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా మేళా వాయిద్యాలతో స్వాగతం పలికి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు నిలువెత్తు బంగారం సమర్పించి రాష్ట్రం సస్యశామలంగా ఉండాలని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,తల్లుల దర్శనం సంతోషాన్ని అందించింది అని,గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో జాతర ఏర్పాట్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని,ఎవరికి ఏ ఆటంకం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.వారి వెంట ముఖ్యనాయకులు,కుటుంబ సభ్యులు,తదితరులున్నారు.

# మేము ఎవరికి వ్యతిరేకం కాదు

(మొదటిపేజీ తరువాయి)



సమయంలో అనేక సార్లు సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించారు.. ఆ మాజీ మంత్రి తీర్మానంపై అనుమానం వ్యక్తం చేయడం శోచనీయం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆ మాజీ మంత్రికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 10 సంవత్సరాల్లో మీ గొంతు ఎందుకు మాట్లాడలేకపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు? మీరు ఎప్పుడైనా మీ పార్టీ ఇంటర్నల్ మీటింగ్ లో అడిగారా?.. నిన్న సలహాలు సూచనలు ఇవ్వమంటే.. ఎంత సేపు విమర్శలు చేసే ఆలోచనతో పోతున్నారు.. అనుమానాలు పక్కన పెట్టి ఇప్పటికే కుల గణన జరిపిన అయా రాష్ట్రాల నుంచి తెలుసుకోవాలి అని ఆయన చెప్పుకొచ్చారు. జనగణన సర్వే 100 శాతం ప్రయోజనం జరిగే విధంగా ముందుకు పోతాం.. నిధుల కొరత లేదు.. ఎలాంటి అనుమానం అవసరం లేదు.. మురళీదర్ రావు కమిషన్ లో విద్యార్థి దశగా ఉన్నప్పటి నుండే దీనిపై ఉద్యమించాం.. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందే వరకు మేము ఉన్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఇక, కులగణన 1931లో చేసిన తరువాత 2011లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో జరిగింది అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. ఆ తరువాత ఇప్పుడే కుల గణన జరుగుతుంది.. భవిష్యత్ లో ఫిబ్రవరి 16 మరో చారిత్రాత్మక ఘట్టం.. మా పార్టీ నాయకత్వం అన్ని రకాలుగా సహకరించారు.. మేధావులు ఎవరైనా సలహాలు సూచనలు చెప్పాలి.. ఇది కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అమలు చేసి తీరుతాం.. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు అమలు చేశాం.. ఇది కూడా నా డిపార్ట్మెంట్ పరిధిలో కులగణన తీర్మానాన్ని ప్రవేశపెట్టాం అని ఆయన చెప్పారు. బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని.. ఎంబీసీ కోసం గత ప్రభుత్వం వెయ్యి కోట్లు ఇచ్చి రూపాయి కూడా విడుదల చేయలేదు.. మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ్, పద్మశాలిలకి ప్రత్యేక సంస్థ ఉండడానికి కృషి చేస్తాం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కోటి చేస్తామన్నారు. సర్కార్ వచ్చి 70 రోజులు కాలేదు.. ఎవరు ఆందోళన చెందవద్దు.. సకల జనుల సర్వే రిపోర్ట్ సభ ముందుంచాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కాగా తెలంగాణ శాసనసభ శుక్రవారం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినట్లు 'ఎంత జనాభాకు.. అంత వాటా' విధానానికి కట్టుబడిన తెలంగాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి వీలుగా ఈ కులగణనను చేపట్టనున్నారు. భారత రాజ్యాంగంలోని 15(4), 16(4)(5) ప్రకారం బీసీలకు విద్య- ఉద్యోగాల్లో కల్పించిన రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయటానికి ఇది అత్యంత అవసరం. ఇప్పటి వరకు తెలంగాణలో ఏ కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఏ మేరకు ప్రాతినిథ్యం ఉంది? ఏయే కులాలు వివక్షకు గురవుతున్నాయి? ఆయా కులాల్లోని అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయి? వంటి అంశాలు కులగణనతో స్పష్టంగా తెలుస్తాయి. ఇవన్నీ తెలియాలంటే.. ముందుగా కులాల వారీగా జనాభా, వారి వివరాలు తెలియాలి.మన రాజ్యాంగం పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు అమలు కావాలంటే.. వార్డు మొదలు మండలం, మున్సిపాలిటీ వరకు అక్కడ జనాభా ఎంత? అందులో బీసీ జనాభా ఎంతో తెలియాలి. ఒకవేళ అక్కడ బీసీ జనాభా ఎక్కువ ఉంటే.. ఆ సీట్లను బీసీలకు కేటాయిస్తారు. కానీ.. చట్టబద్ధమైన కులగణన వివరాలు లేకపోవటంతో ప్రస్తుతం లాటరీ పద్ధతిలో బీసీలకు స్థానాలు కేటాయిస్తున్నారు. ఏ గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించాలి? ఏ మేరకు ఇవ్వాలనేదానిపై పలు కోర్టు కేసులూ నడుస్తున్నాయి. సమగ్ర బీసీ కులగణన జరిగితే.. ఈ తలనొప్పులన్నీ శాశ్వతంగా తప్పిపోతాయి. 1992లో వచ్చిన మండల్ కమిషన్ కేసులో సందర్భంగా సుప్రీంకోర్టు 11 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం.. బీసీ కులాల ఆర్థిక, సామాజిక ప్రగతిని పరిశీలించి, వారిలో అభివృద్ధి చెందిన కులాలను బీసీ జాబితా నుంచి తొలగించాలని తీర్పు చెప్పింది. అది అమలు కావాలంటే.. కులాల వారీ జనాభా, ఆయా కులాల్లోని ఉద్యోగుల వాటా, విద్యావంతుల శాతం వంటి లెక్కలు తేలాలి. కనుక కులగణన అవసరమే. రిజర్వేషన్ల కేసులు సుప్రీంకోర్టు, హైకోర్టు ముందుకు వచ్చిన ప్రతిసారీ స్పష్టమైన కులగణన చేయాలంటూ ఆయా కోర్టులు కేంద్రానికి ఆదేశాలు ఇస్తూనే వచ్చాయి. ఇక.. 1992 మండల్ కేసు, 2006లో కేంద్ర విద్యాసంస్థల్లో రిజర్వేషన్లపై పెట్టిన కేసు, 2010లో పంచాయతీరాజ్ రిజర్వేషన్ల కేసు ఇలా పలు కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బీసీ కులాల లెక్కలు తేల్చాలని పేర్కొంది. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉన్నా.. కేవలం ఎస్సీ, ఎస్టీలకు కులగణన జరుగుతోంది. దీనివల్ల వారు తమ జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పొందుతున్నారు. అటు.. కేంద్రంలో, రాష్ట్రాల్లో ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వారికోసం బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. కానీ.. బీసీల విషయంలో ఇది జరగటం లేదు. బీసీ జనాభా లెక్కలు బయటికొస్తే.. బీసీలకు ఆ వెసులుబాటు లభిస్తుంది. 1971 నాటి అనంతరామన్ కమిషన్, 1989 నాటి మండల్ కమిషన్ నివేదికల ఆధారంగా ఇన్నాళ్లుగా మనం బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వస్తుండగా, గత 30 ఏళ్లలో బీసీల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతి మీద సాధికారమైన లెక్కలేవీ లేవు. కనుక తాజా బీసీ గణన ఈ లోటును తీరుస్తుంది. దీనివల్ల అభివృద్ధి చెందిన బీసీ కులాలను జాబితా నుంచి తొలగించి, వెనకబడిన బీసీ కులాలకు న్యాయం చేయవచ్చు.

## తెలంగాణలో 12 మంది అడిషనల్ ఎస్పీల బదిలీ

హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 12 మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు డీజీపీ రవిగుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం.. నిజామాబాద్ అడిషనల్ డీసీపీగా ఎస్ రమేశ్, ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీగా సురేందర్ రావు, హైదరాబాద్ ట్రాఫిక్-3 అడిషనల్ డీసీపీగా రామారావు, సైబరాబాద్ క్రైమ్ అడిషనల్ డీసీపీగా శ్రీనివాసులు, మెదక్ అడిషనల్ ఎస్పీగా రెహ్మాన్, నిర్మల్ అడిషనల్ ఎస్పీగా శివకుమార్ నియమితులయ్యారు.

## తెలంగాణ ఇచ్చింది మేమే.. తెలంగాణ తెచ్చింది మేమే..

- ప్రాజెక్టులల్లో తప్పులపై హరీష్ క్షణాపణ చెప్పాలి
- తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులపై అసెంబ్లీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మేడిగడ్డపై కాగ్ ఇచ్చిన నివేదికపై చర్చ పెడితే.. కాంగ్రెస్ కు సెల్ఫ్ గోల్ అవుతుందన్నారు.రాష్ట్రంలో ప్రాజె ఒక్టుల విషయం జరిగిన తప్పులను ఇప్పటికైనా ఒప్పుకుని హరీష్ రావు క్షణాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పని చెప్పి.. తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏ దేవుడు చెప్పాడో గానీ.. కేసీఆర్ మేడిగడ్డ దగ్గరే ప్రాజెక్టును కట్టాలని చెప్పారని, ఇంజనీర్ల కమిటీ తమ్మడిహట్టి వద్దే ప్రాజెక్టు నిర్మించాలని చెప్పిందన్నారు.కేసీఆర్ హరీష్ కలిసి తెలంగాణకు తీరని ద్రోహం చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ ఇచ్చింది మేమే, తెలంగాణ తెచ్చింది మేమే.. పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు సమయంలో కేసీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ నెమలికే నాట్యం నేర్పినట్లు మాట్లాడుతున్నారని అన్నారు.

## హర్యానాలో కురుమ సంఘం భవనానికి కృషి చేస్తా

హైదరాబాద్,ఫిబ్రవరి17 : హర్యానా రాష్ట్రంలో కురుమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించేందుకు కృషి చేస్తానని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో నిర్వహించిన షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగేట్స్ 2024 సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా రాణించి, చట్ట సభలలో ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరంఉందని పేర్కొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066